@vaartanews @mvnewstv
మీ వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
విజయవాడ
మంగళవారం 3 నవంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-



తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి



జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్య నిర్దేశం

కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన

పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం

తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం

అమరావతి

రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం - మిగతా3లో



దీపావళికి గ్రీన్ క్రాకర్స్‌కు
సుప్రీంకోర్టు ఓకే!

- నవంబర్ 7, 8 తేదీల్లోనే అనుమతి.. రోజుకు రెండు గంటలు మాత్రమే
- ఉదయం 6-7 గంటలు.. రాత్రి 8-10 గంటల వరకు అవకాశం
- ఆస్పత్రులు, విద్యాసంస్థల పరిసరాల్లో 300 మీటర్ల వరకు నిషేధం
- నవంబర్ 9 నుంచి మళ్లీ పూర్తి స్థాయి నిషేధం



భారత వైమానిక దళానికి
కొత్త అధిపతి

- 29వ చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్
- ఎయిర్ చీఫ్ మార్షల్‌గా బాధ్యతల స్వీకరణ
- ఏపీ సింగ్ స్థానంలో నియామకం
- నాలుగు దశాబ్దాల సైనిక సేవ.. 3,300 గంటలకు పైగా విమానయాన అనుభవం
- ఆపరేషన్ సింధూర్‌లోనూ కీలక బాధ్యతలు



రోడ్డు పనుల్లో పెను విషాదం..

- విద్యుదాఘాతంతో 8 మంది కార్మికులు మృతి!
- 11 వేల వోల్టుల విద్యుత్ తీగలకు తగిలిన నిర్మాణ యంత్రం
- రాజస్థాన్‌లోని ఝుంఝునూ జిల్లాలో ఘోర ప్రమాదం
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని సీఎం భరోసా
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు

ఏపీ పుర పోరు: ముగిసిన రీపోలింగ్

- రేపు ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం
- ఏపీలోని 13 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసిన రీపోలింగ్
- రేపు (మంగళవారం) ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 138 కేంద్రాల్లో కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- టీడీపీ కూటమి, వైసీపీకి అత్యంత కీలకంగా మారిన పుర ఎన్నికల ఫలితాలు



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్కంఠ రేపిన పట్టణ స్థానిక సంస్థల (ఖాదీ) ఎన్నికల ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. నవంబర్ 1న జరిగిన ప్రధాన పోలింగ్‌లో వివాదాలు తలెత్తిన 13 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన రీపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పుడు ఓట్ల లెక్కింపుపై పూర్తి దృష్టి సారించింది. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. నవంబర్ 1న - మిగతా3లో

బీజేపీ ప్రచారం బూమరాంగ్.. దిల్లీలో యథావిధిగా మార్కెట్లు!



- ఇండియా కూటమి ర్యాలీతో వ్యాపారాలకు నష్టం లేదన్న కాంగ్రెస్
- దుకాణాలు తెరిచే ఉన్నాయి.. కొనసాగిన కొనుగోళ్లు
- బీజేపీ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారు: జైరాం రమేశ్
- స్థానిక వ్యాపారులకు అండగా నిలవాలని రాహుల్ పిలుపు

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో
సతమతమవుతోంది



- తక్షణమే సాయం అందించండి
- కేంద్రబృందంతో చంద్రబాబు
- అర్నబ్ తుపాను నష్టం అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్రబృందం
- కేంద్రబృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- అర్నబ్ తుపాను వల్ల ప్రాథమికంగా రూ.4,526 కోట్ల నష్టం వాటిల్లినట్టు చంద్రబాబు వెల్లడి
- రాష్ట్రానికి త్వరితగతిన సాయం అందించాలని కేంద్ర బృందానికి సీఎం విజ్ఞప్తి

అమరావతి

అర్నబ్ తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.4,526 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందంతో సోమవారం ఆయన సమావేశమై పరిస్థితిని వివరించారు. ఈ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సమాచారం అందిన వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా - మిగతా3లో



ఎస్ఐఆర్ దెబ్బ..
ఐదు రాష్ట్రాల్లో
2.28 కోట్ల ఓట్లు మాయం!

- ఓటరు జాబితాల సవరణతో భారీగా తగ్గిన ఓటర్ల సంఖ్య
- ఐదు రాష్ట్రాల్లో 18.71 కోట్ల నుంచి 16.43 కోట్లకు తగ్గుదల
- ఉత్తరప్రదేశ్‌లోనే 2.04 కోట్ల ఓటర్లకు కోత
- అర్హులైన వారికి మరో అవకాశం కల్పిస్తామన్న ఈసీ

రాప్తాడు బాలికపై దాడి..
ప్రభుత్వ వైఫల్యమే కారణం



- బెంగళూరులో బాధితురాలికి పరామర్శ
- వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- బాలిక కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- వైద్యం ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలి
- గంజాయి, మద్యం విక్రయాలపై నియంత్రణ ఏదని ప్రశ్న

బెంగళూరు

అనంతపురం జిల్లా రాప్తాడులో పాఠశాల బాలికపై జరిగిన దాడి ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వినియోగం, గంజాయి విక్రయాలు పెరిగిపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పాఠశాలల్లోనూ విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను జగన్ పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో ఆరోగ్య పరిస్థితిపై ఆరా: రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ వ్యక్తి రంపంతో దాడి - మిగతా3లో

దీపావళికి గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీంకోర్టు ఓకే!



న్యూఢిల్లీ: దీపావళి పండుగ సందర్భంగా ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతంలో పర్యావరణహిత బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు పరిమిత అనుమతులు మంజూరు చేసింది. నవంబర్ 7, 8 తేదీల్లో మాత్రమే గ్రీన్ క్రాకర్స్ వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, తిరిగి రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే టపాసులు కాల్చేందుకు అనుమతించింది. నవంబర్ 9 నుంచి బాణాసంచాపై తిరిగి పూర్తి స్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని వెల్లడించింది.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ఆరోగ్య కేంద్రాలు, సైలెన్స్ జోన్‌లకు 300 మీటర్ల పరిధిలో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించింది. బేరియం వినియోగించిన టపాసులతో పాటు, గ్రీన్ క్రాకర్స్‌గా ధ్రువీకరణ పొందని బాణాసంచా విక్రయాలను అడ్డుకోవాలని అధికారులను ఆదేశించింది. హండ్రెడ్ వాలా, థౌజండ్ వాలా వంటి భారీ శబ్దాలు చేసే టపాసుల వినియోగాన్ని కూడా అనుమతించబోమని స్పష్టం చేసింది.

కాలుష్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరం

గతంలో జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అధికారుల మధ్య సమన్వయ లోపమే ఇందుకు ప్రధాన కారణమని అభిప్రాయపడింది. పండుగ సమయంలోనే కాకుండా, ఆ తర్వాత కూడా పర్యావరణ కాలుష్యంపై నిరంతరం సమీక్ష జరగాలని సూచించింది. కేంద్ర, ఢిల్లీ కాలుష్య నియంత్రణ మండళ్ల పర్యవేక్షణ కేంద్రాల నుంచి గాలి నాణ్యత సూచీ వివరాలను సేకరించాలని ఆదేశించింది.

ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

కాలుష్యం కారణంగా ఆస్పత్రుల్లో పెరుగుతున్న రోగుల సంఖ్య, మరణాల వివరాలను ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల నుంచి సేకరించాలని ధర్మాసనం పేర్కొంది. పటాకుల వల్ల గాలి, శబ్ద కాలుష్యం పెరిగి చిన్నారులు, దివ్యాంగులు, వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకృతిలోని పంచభూతాలను పూజించే సంస్కృతి మనదని, ఏ మతాచారమైనా ప్రకృతి పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని వ్యాఖ్యానించింది.

దియామీర్జా వీడియోపై వివాదం..
తొలగించిన బీఎంసీ

మరోవైపు పర్యావరణహిత దీపావళిపై బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) రూపొందించిన ప్రచార వీడియో వివాదానికి దారితీసింది. సినీనటి దియా మీర్జా నటించిన ఈ వీడియోలో కాలుష్యానికి దూరంగా దీపావళి జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే బీజేపీ నాయకుడు అమిత్ సతమ్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీపావళి ఎలా జరుపుకోవాలో ఎవరి దగ్గరా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో వివాదం చెలరేగడంతో బీఎంసీ తన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఆ వీడియోను తొలగించింది. కాలుష్య రహిత దీపావళిపై అవగాహన కల్పించేందుకు బీఎంసీ చేపట్టిన ప్రచారంలో భాగంగానే ఈ వీడియో రూపొందించారు.

భారత వైమానిక దళానికి కొత్త అధిపతి



న్యూఢిల్లీ: భారత వైమానిక దళానికి కొత్త అధిపతిగా ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు చేపట్టారు. దేశానికి 42 ఏళ్లపాటు విశిష్ట సేవలందించిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అశుతోష్ దీక్షిత్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. భారత వైమానిక దళానికి అద్భుతమైన నాయకత్వాన్ని అందించగల సమర్థుడైన వాయు యోధుడిగా దీక్షిత్‌ను కొనియాడారు.

స్వదేశీ రక్షణ సామర్థ్యాలకు ప్రాధాన్యం

వైమానిక దళ పోరాట సంసిద్ధతను మరింత బలోపేతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించడం, స్వదేశీ రక్షణ రంగాన్ని అభివృద్ధి చేయడం తన ప్రాధాన్యతలని అశుతోష్ దీక్షిత్ స్పష్టం చేశారు. సాంకేతిక ఆవిష్కరణలు, త్రివిధ దళాల మధ్య సమన్వయానికి కూడా ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు.

నాలుగు దశాబ్దాల విశిష్ట సేవలు

నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి అయిన అశుతోష్ దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వైమానిక దళ ఫైటర్ విభాగంలో చేరారు. తన సుదీర్ఘ కెరీర్‌లో కార్యాచరణ, విమాన పరీక్షలు, సామర్థ్యాల అభివృద్ధి, సంయుక్త రక్షణ వ్యవహారాలు వంటి కీలక విభాగాల్లో పనిచేశారు. నిష్ణాతుడైన ఫైటర్ పైలట్‌తో పాటు ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్, టెస్ట్ పైలట్‌గా గుర్తింపు పొందారు. మిరాజ్-2000, మిగ్ విమానాల వివిధ రకాలు, జాగ్వార్, రవాణా విమానాలను నడిపిన ఆయనకు 3,300 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉంది.

వైమానిక దళ ఆధునీకరణలో కీలక పాత్ర

భారత వైమానిక దళ ఆధునీకరణలో దీక్షిత్ కీలక పాత్ర పోషించారు. జాగ్వార్, మిగ్-27 విమానాల ఆధునీకరణ ప్రాజెక్టులతో పాటు స్వదేశీ తేజస్ ఎల్‌సీఏ మార్క్-1 యుద్ధ విమానానికి ప్రారంభ, తుది కార్యాచరణ అనుమతుల ప్రక్రియలో ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించారు. మిరాజ్-2000 స్క్వాడ్రన్, బీదర్ వైమానిక స్థావరం సహా పలు కీలక విభాగాలకు నాయకత్వం వహించారు.

ఆపరేషన్ సింధూర్‌లోనూ కీలక బాధ్యతలు

సదరన్ ఎయిర్ కమాండ్‌లో ఎయిర్ డిఫెన్స్ కమాండర్‌గా, సౌత్ వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌లో సీనియర్ ఎయిర్ స్టాఫ్ ఆఫీసర్‌గా పనిచేశారు. డిప్యూటీ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్, సెంట్రల్ ఎయిర్ కమాండ్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వంటి కీలక పదవులు చేపట్టారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌కు చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా సేవలందించారు. వైస్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్‌గా కూడా పనిచేశారు.

పతకాలతో విశిష్ట గుర్తింపు

సైనిక సేవలకు గుర్తింపుగా అశుతోష్ దీక్షిత్‌కు 2026లో పరమ విశిష్ట సేవా పతకం, 2023లో అతి విశిష్ట సేవా పతకం, 2011లో విశిష్ట సేవా పతకం, 2006లో వాయుసేన పతకం లభించాయి. నాలుగు దశాబ్దాల అనుభవంతో ఇప్పుడు దేశ వైమానిక దళానికి నాయకత్వం వహించనున్నారు.

రోడ్డు పనుల్లో పెను విషాదం



ఝుంఝునూ: రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా హైటెన్షన్ విద్యుత్ తీగలు తగలడంతో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఝుంఝునూ జిల్లాలోని ఉదయ్‌పుర్‌వాటి ప్రాంతం ఛాపోలీ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. రోడ్డు పనుల్లో ఉపయోగిస్తున్న యంత్రం 11 వేల వోల్టుల సామర్థ్యం కలిగిన విద్యుత్ తీగలకు తగలడంతో ఈ ప్రమాదం సంభవించింది.

యంత్రానికి విద్యుత్ సరఫరా.. కుప్పకూలిన కార్మికులు

గ్రామస్థుల సహకారంతో ఛాపోలీ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా కంకర కలిపేందుకు ప్రత్యేక యంత్రాన్ని ఏర్పాటు చేశారు. కదమ్ కుండ్ వైపు వెళ్లే రహదారిపై పనులు జరుగుతుండగా యంత్రం పైన ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో ఒక్కసారిగా యంత్రంలోకి విద్యుత్ ప్రవహించింది. సమీపంలో పనిచేస్తున్న కార్మికులు విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయారు. ప్రమాద తీవ్రతకు అక్కడివారికి స్పందించే అవకాశం కూడా లేకుండా పోయింది. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి బాధితులను ఆస్పత్రులకు తరలించారు.

ఘటనా స్థలానికి జిల్లా కలెక్టర్

ప్రమాదం గురించి గ్రామస్థులు ఫోన్ ద్వారా సమాచారం అందించారని ఝుంఝునూ జిల్లా కలెక్టర్ అరుణ్ గార్గ్ తెలిపారు. ప్రాథమిక వివరాల ప్రకారం ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించారని వెల్లడించారు. మరో ఆరుగురిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. దీంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరిందని, మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వివరించారు. సమాచారం అందిన వెంటనే తాను ఘటనా స్థలానికి బయలుదేరినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే భగవానారామ్ సైనీ, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కూడా ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: సీఎం

ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్మికులు విద్యుదాఘాతంతో మృతి చెందడం హృదయవిదారకమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

బాధ్యులెవరో తేల్చాలి: అశోక్ గహ్లోత్

మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ సైతం ఈ ఘటనపై స్పందించారు. రోడ్డు నిర్మాణ పనుల సమయంలో ఇంతటి ఘోర ప్రమాదం ఎలా జరిగిందో సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి బాధ్యులెవరో గుర్తించాలని అధికారులను కోరారు. మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందించడంతో పాటు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐఆర్ దెబ్బ..
ఐదు రాష్ట్రాల్లో 2.28 కోట్ల ఓట్లు మాయం!



న్యూఢిల్లీ: ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రభావం ఐదు రాష్ట్రాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, పంజాబ్, మణిపుర్ రాష్ట్రాల్లో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌కు ముందు ఈ ఐదు రాష్ట్రాల్లో కలిపి 18.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, సవరణ అనంతరం ఆ సంఖ్య 16.43 కోట్లకు పడిపోయింది. మొత్తంగా సుమారు 2.28 కోట్ల మంది ఓటర్ల పేర్లు తగ్గినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

యూపీలో అత్యధికంగా తగ్గిన ఓటర్లు

ఈ ఐదు రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్‌లోనే అత్యధికంగా ఓటర్ల సంఖ్య తగ్గింది. ఎస్ఐఆర్‌కు ముందు 15.44 కోట్లుగా ఉన్న ఓటర్ల సంఖ్య తుది జాబితాలో 13.40 కోట్లకు చేరింది. అంటే సుమారు 2.04 కోట్ల మంది తగ్గారు. మొత్తం ఐదు రాష్ట్రాల్లో నమోదైన తగ్గుదలలో దాదాపు 90 శాతం ఉత్తరప్రదేశ్ నుంచే ఉంది. ఆ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 13.24 శాతం తగ్గడం గమనార్హం.

అర్హులకు మరో అవకాశం

ఓటరు జాబితాలో పేర్లు గల్లంతైన అర్హులైన పౌరులు మరోసారి తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం చేపడుతున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియలో భాగంగా ఈ అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2027 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే యువత కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేసింది.

బీజేపీ ప్రచారం బూమరాంగ్..
దిల్లీలో యథావిధిగా మార్కెట్లు!

న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీ రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. ర్యాలీ కారణంగా నగరంలోని వ్యాపారాలు దెబ్బతింటాయని, మార్కెట్లు మూతపడతాయని బీజేపీ చేసిన ప్రచారాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఆదివారం దిల్లీలో దుకాణాలు యథావిధిగా తెరిచి ఉండటంతో పాటు వ్యాపార కార్యకలాపాలు కూడా కొనసాగాయని పేర్కొంది. బీజేపీ చేసిన ప్రచారం బెడిసికొట్టిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.

ప్రజలను భయపెట్టే ప్రయత్నం విఫలం

ఇండియా కూటమి ర్యాలీకి ప్రజలు హాజరుకాకుండా అడ్డుకునేందుకు, కార్యక్రమం ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అధికార పార్టీ ప్రయత్నించిందని జైరాం రమేశ్ ఆరోపించారు. రాజకీయ కార్యక్రమాల వల్ల వ్యాపారాలకు నష్టం జరుగుతుందన్న ప్రచారం అవాస్తవమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దిల్లీకి వచ్చిన ప్రజలు స్థానిక మార్కెట్లలో కొనుగోళ్లు చేయడం ద్వారా వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చారని తెలిపారు. పెద్ద వ్యాపార సంస్థలతో పాటు చిన్న దుకాణదారులు, వీధి వ్యాపారుల వద్ద కూడా కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు.

ఓటు చోరీ అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే..

దేశంలో చర్చనీయాంశంగా మారిన ఓటు చోరీ ఆరోపణలు, ఎన్నికల సంఘం జవాబుదారీతనం వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ ఈ ప్రచారానికి తెరతీసిందని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు, ఇండియా కూటమి ర్యాలీకి ప్రజలు రాకుండా నిరుత్సాహపరిచేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించిన కార్యక్రమానికి మద్దతు ఇస్తూనే స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేయూతనిచ్చిన దిల్లీ ప్రజలు, వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక వ్యాపారులకు రాహుల్ పిలుపు

ఇండియా కూటమి ర్యాలీ వల్ల వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటూ ఓ వ్యాపారుల సంఘం రాహుల్ గాంధీకి లేఖ రాసి, ర్యాలీని వాయిదా వేయాలని కోరింది. దీనిపై స్పందించిన రాహుల్ గాంధీ.. దీపావళి సందర్భంగా దిల్లీకి వచ్చిన ప్రజలు స్థానిక వ్యాపారులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం రాత్రి సామాజిక మాధ్యమాల ద్వారా ఈ పిలుపునిచ్చారు. పండుగ కొనుగోళ్లను స్థానిక దుకాణాల్లోనే చేయాలని కోరారు. ర్యాలీ కారణంగా వ్యాపారాలకు ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

ఎన్నికల సంఘంపై ప్రతిపక్షాల ప్రశ్నలు

ఆదివారం జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ప్రతిపక్ష నేతలు బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల సంఘం బాధ్యతలపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొత్తంగా ర్యాలీకి ముందు బీజేపీ చేసిన ప్రచారం, అనంతరం కాంగ్రెస్ చేసిన ఎదురుదాడితో దిల్లీ రాజకీయాలు వేడెక్కాయి.

పంజాబ్‌లో ఆప్‌కు భారీ షాక్..
బీజేపీలోకి ముగ్గురు ఎమ్మెల్యేలు!

చండీగఢ్: పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2027 అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ పార్టీకి చెందిన ముగ్గురు కీలక నేతలు భారతీయ జనతా పార్టీలో చేరారు. మాజీ ఐపీఎస్ అధికారి, అమృత్‌సర్ నార్త్ మాజీ ఎమ్మెల్యే కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్‌తో పాటు హర్మీత్ సింగ్ పఠాన్‌మాజ్రా, చేతన్ సింగ్ జౌరమాజ్రా సోమవారం బీజేపీ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే ఆప్ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విమర్శలు చేస్తున్న నేతలు ఒకేసారి పార్టీ మారడం పంజాబ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

పార్టీ నాయకత్వంతో విభేదాలు

హర్మీత్ సింగ్ పఠాన్‌మాజ్రా పటియాలా జిల్లాలోని సనౌర్ నియోజకవర్గానికి, చేతన్ సింగ్ జౌరమాజ్రా సమానా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఆప్ నాయకత్వం వీరిని సస్పెండ్ చేసింది. అనంతరం ఇద్దరూ పార్టీకి రాజీనామా చేశారు. వారి శాసనసభ సభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ స్పీకర్‌కు ఫిర్యాదు చేసేందుకు ఆప్ సిద్ధమైంది. మరోవైపు కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ కూడా సోమవారం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను అసెంబ్లీ స్పీకర్‌కు పంపించారు. 2025 జూన్ 29న ఆప్ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆయన అప్పటి నుంచి పార్టీ నాయకత్వం, ప్రభుత్వ విధానాలపై బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు.

'పంజాబ్ ఫస్ట్'.. విజయ్ ప్రతాప్ స్పష్టం

బీజేపీలో చేరడానికి ముందు కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ ఎక్స్ వేదికగా అమృత్‌సర్ ప్రజలకు సందేశం ఇచ్చారు. తనకు ప్రజలు అందించిన ప్రేమ, గౌరవానికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పంజాబ్ ప్రస్తుతం మాదకద్రవ్యాల సమస్య, గ్యాంగ్‌స్టర్ల బెదిరింపులు, వసూళ్లు, అవినీతితో సతమతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలు, పారదర్శక పాలన అందించేందుకు ప్రజలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. తనకు వ్యక్తిగత ప్రయోజనాల కంటే పంజాబ్ అభివృద్ధే ముఖ్యమని, 'పంజాబ్ ఫస్ట్' అనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

రాప్తాడు బాలికపై దాడి.. ప్రభుత్వ వైఫల్యమే కారణం

-మొదటిపేజీ తరువాయి

చేయడంతో తీవ్రంగా గాయపడిన బాలిక ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రికి వెళ్లిన జగన్ వైద్యులతో మాట్లాడి బాలికకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, కోలుకునే అవకాశాలపై ఆరా తీశారు. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మత్తుపదార్థాల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ: ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రంపం వంటి ప్రమాదకరమైన ఆయుధంతో ఓ వ్యక్తి పాఠశాలలోకి ప్రవేశించి బాలికలపై దాడి చేయడం ఆందోళనకరమన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. గ్రామాలు, వీధుల్లో గంజాయి, అక్రమ మద్యం విక్రయాలు విస్తరించాయని ఆరోపించారు. మత్తుపదార్థాలు యువతకు, పిల్లలకు సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని విమర్శించారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, పాఠశాలల్లోకి బయటి వ్యక్తులు ప్రవేశించకుండా భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలి:



బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని జగన్ డిమాండ్ చేశారు. బాధితురాలి వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరించాలని కోరారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందకపోతే వైఎస్సార్సీపీ తరఫున వైద్య సహాయం అందిస్తామని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం పరిహారం అందించకపోయినా, వైఎస్సార్సీపీ తిరిగి అధికారంలోకి వస్తే బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందిస్తామని చెప్పారు.

రాజకీయ కక్ష సాధింపు వల్లే ఘటనలంటూ ఆరోపణ:

బాధిత బాలిక చిన్నాన్న వైఎస్సార్సీపీకి చెందిన వ్యక్తి, మండల కన్వీనర్గా ఉన్నారని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆరోపిస్తూ, గత 15--16 నెలల్లో ఇలాంటి ఘటనలు తొమ్మిది చోటుచేసుకున్నాయని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో మద్యం, గంజాయి విక్రయాలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అయితే ఈ ఆరోపణలపై ప్రభుత్వ స్పందనను కథనంలో చేర్చాల్సి ఉంది.

బాలిక కోలుకుంటుందని వైద్యుల భరోసా:

బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు సానుకూలంగా స్పందించారని జగన్ తెలిపారు. దేవుడి దయతో బాలిక త్వరగా కోలుకుంటుందని వైద్యులు చెప్పడం కొంత ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని, కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందించాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరారు.

బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటరు తీర్పు-
వైఎస్ఆర్సీపీకి ఫలితాలు కీలకం

విజయవాడ : ఆంధ్రప్రదేశ్లోని పట్టణ స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ పర్వం ముగిసింది. మున్సిపల్ పరిధిలోని పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ప్రధాన అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో భద్రమైంది. క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం , పోలింగ్ సరళిని విశ్లేషిస్తే.. ఎన్నికల సమరం దాదాపు ఏకపక్షంగానే సాగిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధికార ఎన్డీయే కూటమి సమన్వయంతో, అత్యంత ఉత్సాహంగా ఓటర్లను పోలింగ్ బూతులకు తరలించగలిగితే, వైఎస్సార్సీపీ శ్రేణులు మాత్రం మొదటి నుంచి ఆ స్థాయి వ్యూహాత్మక ఉత్సాహాన్ని ప్రదర్శించలేకపోయాయని భావిస్తున్నారు.వాస్తవానికి ఈ పురపాలక సమరంలో పోటీకి దిగడంపై వైఎస్సార్సీపీ కేడర్లో ప్రారంభంలో కొంత సందేహాలు నిలిచాయి. ఓటమి చవిచూసిన తర్వాత ఏర్పడిన నిరాశ, ఆర్థిక , లీగల్ ఒత్తిళ్ల కారణంగా పోటీకి దిగేందుకు స్థానిక నేతలు వెనుకాడారు. అయితే, పార్టీ ఉనికిని చాటుకోవడానికీ, కేడర్ చేజారకుండా చూడటానికి ఎన్నికల బరిలో నిలవాల్సిందేనని అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోటీలో నిలిచారు. పోటీపడినప్పటికీ గెలుపును నిర్దేశించే ఎలక్షన్ మేనేజ్మెంట్ , నిధుల సమీకరణ , ముమ్మర ప్రచారంలో అధికార కూటమిని ఢీకొట్టే స్థాయిలో వైసీపీ సీరియస్గా దృష్టి సారించలేకపోయిందనే అభిప్రాయం వినిపిస్తోంది. స్థానిక నాయకత్వంపై రకరకాల ఒత్తిళ్లు ఉండటం, అనేక ప్రాంతాల్లో నామినేషన్ల ఘట్టం నుంచి ప్రచారం దాకా అనుకున్న స్థాయిలో సహకారం



లభించకపోవడం వల్ల ఈ పుర ఎన్నికల్లో వైసీపీకి ప్రతికూల ఫలితాలు వస్తాయనే అంచనాలు వెలువడుతున్నాయి. అయితే, రాయలసీమలోని కొన్ని కంచుకోటలు, కడప, పులివెందుల, ఉమ్మడి ఉమ్మడి జిల్లాలలోని సొంత సీట్లతో పాటు పట్టణాల్లోని పేద వర్గాల ఓటు బ్యాంక్ తమను గట్టెక్కిస్తుందని వైఎస్సార్సీపీ ఆశాభావంతో ఉంది. కనీస స్థాయిలో స్థానాలు సాధించినా సరే, పార్టీ ఇమేజ్ నిలబడుతుందని అధిష్ఠానం ధీమాగా ఉంటే.. పరాజయం ఎదురైతే కేడర్ మానసిక స్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.ఈ పురపాలక ఫలితాలు కేవలం మున్సిపాలిటీలు లేదా కార్పొరేషన్ల అధికార పీఠాలకే పరిమితం కాకుండా, ఇరు పార్టీల శ్రేణుల మానసిక దృక్పథం పై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత కోలుకోవడానికి ప్రయత్నిస్తున్న వైసీపీకి ఈ ఫలితాలు ఒక పరీక్ష లాంటివి. ఒకవేళ ఊహించని విధంగా వైసీపీ ఓ మాదిరి ఫలితాలను సాధించగలిగితే.. "పార్టీకి ఇంకా క్షేత్రస్థాయిలో పట్టు ఉంది, ప్రజాదరణ తగ్గలేదు అనే సందేశం ప్రజల్లోకి వెళ్లి, నాయకుల్లో సరికొత్త ఉత్సాహం నిండుతుంది. క్లిష్ట సమయం నుంచి కోలుకోవడానికి ఆ పార్టీకి ఇవి సంజీవనిలా ఉపయోగపడతాయి.మరోవైపు, అధికారంలోకి వచ్చాక సాధిస్తున్న ఈ విజయాల ఊపును కొనసాగించాలని ఎన్డీయే కూటమి ఉవ్విళ్లూరుతోంది. పట్టణ ప్రాంత ఓటర్లు ఎప్పుడూ అభివృద్ధి, మౌలిక సదుపాయాల వైపే మొగ్గు చూపుతారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు తమకే విజయాన్ని అందిస్తాయని కూటమి నేతలు చెప్తున్నారు. నవంబర్ 3న వెలువడబోయే ఓట్ల లెక్కింపు ఫలితాలు వైఎస్సార్సీపీ భవిష్యత్ కార్యాచరణకు అత్యంత ప్రాధాన్యమైన దిక్సూచిగా మారనున్నాయి. ఈ ఫలితాలు వైసీపీని మళ్లీ పుంజుకునేలా ఉత్సాహపరుస్తాయా లేక అధికార కూటమికి తిరుగులేని ఆధిక్యాన్ని ఇచ్చి ప్రతిపక్షాన్ని మరింత ఇరకాటంలో పడేస్తాయా అనేది మరో రోజులో స్పష్టం కానుంది.

బాల ఉన్మాదులను.. దారిలో పెట్టేది ఎవరు?

అనంతపురం : పాఠశాల అంటే.. చదువులకు చిరునామా.. పిల్లల మాటలు.. ఆటలు.. పాటలు వంటి వాటితో విలసిల్లే పవిత్రమైన ప్రాంతం. అటువంటి పాఠశాలలు దారుణాలకు కేంద్రమవుతున్నాయి. విద్యార్థులు చదువుకోవాల్సిన చోట నెత్తుటి మరకలు కనిపిస్తున్నాయి. అమాయకమైన పిల్లలపై తోటి విద్యార్థులు దారుణమైన దాడులకు దిగుతుండడం కలవరపాటుకు గురిచేస్తోంది. హర్యానా రాష్ట్రంలో పంచకుల ప్రాంతంలో తాజాగా జరిగిన ఘటన మన విద్యా వ్యవస్థలో ఉన్న లోపాన్ని.. పిల్లల ఆలోచన తీరును ఎత్తిచూపుతోంది. హర్యానా రాష్ట్రంలోని పంచకుల ప్రాంతంలో సెక్టార్ 20 లో సంస్కృతి మోడల్ స్కూల్ ఉంది. ఈ పాఠశాలలో జరిగిన సంఘటనగ్రాహ్యంతికి గురిచేస్తుంది. ఇక్కడ కేజీ చదువుతున్న ఒక చిన్నారిపై.. ఇదే పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఒక బాలుడు ఇటుకరాలతో దారుణంగా దాడి చేశాడు. బాలుడు చేసిన దాడుల వల్ల ఆ పాప స్పృహ కోల్పోయింది. ఆ పాపను ప్రస్తుతం ఒక ఆసుపత్రికి తరలించారు. అతడు చేసిన దాటికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాల ద్వారా బయటికి రావడంతో.. వాస్తవం ఏంటనేది తేలింది.ఇక రాప్తాడులో పదవ తరగతి చదివే విద్యార్థిని మీద.. ఒక యువకుడు తరగతి గదిలో అందరూ చూస్తుండగానే రంపం తో దాడి చేశాడు. ఈ దాడిలో ఆ బాలిక చెయ్యి తెగిపోయింది. ముఖం మీద తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ప్రేమకు నిరాకరించడం వ ల్లే అతడు ఈ స్థాయిలో దారికి పాల్పడినట్లు తెలుస్తోంది.ఇక నల్గొండ జిల్లాలో స్కూల్ ప్రిన్సిపాల్ ను అదే పాఠశాలలో చదివే విద్యార్థులు అత్యంత దారుణంగా చంపేశారు. ఆమె దగ్గర ఉన్న డబ్బులను దొంగిలించారు. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగించింది.వాస్తవానికి చిన్న పిల్లలు ఇలా మారిపోవడానికి కారణాలు అనేకం ఉన్నాయి అంటున్నారు సైకాలజిస్టులు. ఈ విపరీత ధోరణికి అడ్డుగడ్డ వేయాలంటే పోలీసు కేసులు మాత్రమే సరిపోవని చెబుతున్నారు. తల్లిదండ్రులు.. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఉమ్మడిగా బాధ్యత తీసుకోవాలని చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రతిరోజు సమయం కేటాయించాలని.. వారితో మాట్లాడాలని.. వారి మాట తీరును పరిశీలించాలని.. పాఠశాలలో వారికి ఎదురైనా అనుభవాలు.. స్నేహితుల గురించి తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్ ఇచ్చేటప్పుడు.. వారు చూస్తున్న కంటెంట్.. ఆడుతున్న



గేమ్ లపై నిరంతరం పర్యవేక్షించాలని చెబుతున్నారు. హింసాత్మకమైన ఆటలకు దూరంగా ఉండే విధంగా చేయాలని. ఇంట్లో ఏమాత్రం గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణం అందించాలని.. కోపాన్ని కాకుండా.. ప్రేమతో వారిని దగ్గర తీసుకోవాలని చెబుతున్నారు.. పాఠశాలల్లో కూడా సైకాలజిస్టులను నియమించుకోవాలని.. వారితో ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ అందించాలని మనస్తత్వ నిపుణులు చెబుతున్నారు. మార్కులు.. ర్యాంకులు కాకుండా.. మానవీయకోణం.. ఇతరులను గౌరవించడం.. తోటి వారి మీద దయ కలిగి ఉండే వాటి లక్షణాలను పెంపొందించాలని సూచిస్తున్నారు.

హేమంత్ ఎన్ కౌంటర్

అనంతపురం జిల్లా రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే బాలిక మీద హేమంత్ అనే దుర్మార్గుడు తరగతి గదిలో చెట్లు కోసే రంపం తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఆ బాలిక తీవ్రంగా గాయపడింది. అతడు రంపంతో కోయడంతో ఒక చేయి విరిగింది. ముఖం మీద.. అనేక ప్రాంతాలలో తీవ్రంగా గాయాలయ్యాయి. రక్త స్రావం కూడా అధికంగా జరిగింది.మొదట్లో స్థానికంగా చికిత్స అందించినప్పటికీ.. అత్యవసర వైద్యం అందించాల్సి రావడంతో ఆ బాలికను బెంగళూరు తరలించారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి మణి పాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు దాదాపు 12 గంటల పాటు శ్రమించి ఆమెకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులతో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏప్పటికప్పుడు మాట్లాడారు. బాలికకు అందుతున్న వైద్యం గురించి సంప్రదింపులు జరిపారు. ఆదివారం మధ్యాహ్నం బాధిత బాలికను నారా లోకేష్ పరామర్శించారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ దారుణానికి పాల్పడిన హేమంత్ శనివారమే పోలీసులకు చిక్కాడని వార్తలు వచ్చాయి. అయితే ఆదివారం సాయంత్రం దాటిన తర్వాత ఆ దుర్మార్గుడికి సంబంధించిన వార్తలు మీడియాలో విస్తృతంగా సర్కులేట్ అయ్యాయి. హేమంత్ ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నాడని.. పోలీసులు అతడిని పట్టుకునే క్రమంలో ఎదురు తిరిగాడని.. ఈ నేపథ్యంలో పోలీసులు అతని మీద కాల్పులు జరిపారని తెలుస్తోంది. దాదాపు 6 రౌండ్ల పాటు అతని మీద కాల్పులు జరిపారని సమాచారం. పోలీసుల కాల్పుల వల్ల హేమంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించారని ప్రచారం జరుగుతోంది.ఈ ఘటన జరిగిన తర్వాత హేమంత్ ను ఎన్కౌంటర్ చేయాలని ప్రజల నుంచి డిమాండ్లు వ్యక్తం అయ్యాయి. నిన్న ఘటన జరిగిన దగ్గర నుంచి ఇవాల్టి వరకు కూడా సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. అటువంటి వ్యక్తులకు బతికే అవకాశం లేదని.. సమాజంలో మృగాల కంటే హీనంగా వ్యవహరిస్తున్న హేమంత్ లాంటి వ్యక్తులు బతకకూడదని.. సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేశారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఫోకస్ మొత్తం ఆ బాలికను ప్రాణాపాయం నుంచి బయటికి తీసుకొచ్చే దానిమీద మాత్రమే ఉంది. అయితే పోలీసు వ్యవస్థ హేమంత్ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చిందని తెలుస్తోంది.

చిన్నారికి సర్జరీ.. విద్యార్థులకు కౌన్సెలింగ్

మరోవైపు, ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన తోటి విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకోసం 20 మంది కౌన్సెలర్లతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం, ఘటన జరిగిన పదో తరగతి 'ఏ' సెక్షన్లోని 32 మంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారితో, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతోంది. అదేవిధంగా 8, 9, 10 తరగతులకు చెందిన ఇతర విద్యార్థినులకు కూడా కౌన్సెలింగ్ అందించనున్నారు.ఈ చర్యల ద్వారా విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, తిరిగి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు హాజరయ్యేలా చూడటమే లక్ష్యమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అందోళన లేకుండా చదువుపై దృష్టి సారించేలా అవసరమైన సహాయాన్ని కొనసాగించనున్నట్లు స్పష్టం చేశారు.

ఏపీ పుర పోరు: ముగిసిన రీపోలింగ్..

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ సందర్భంగా బూత్ కబ్జా, రిగ్గింగ్ వంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ 13 కేంద్రాల్లో రీపోలింగ్కు ఆదేశించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం, అనంతపురం, తిరుపతి, వైఎస్సార్ కడప, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఉన్న 12 వార్డులలో ఈ రీపోలింగ్ జరిగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించడంతో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయింది. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు, పల్నాడు జిల్లాలోని మాచర్ల వంటి కీలక ప్రాంతాల్లో రీపోలింగ్ జరగడం గమనార్హం.

కౌంటింగ్కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

రీపోలింగ్ ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు ఫలితాలపై నిలిచింది. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 నగరపాలక సంస్థల కోసం 22, మిగిలిన మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కోసం 116 కలిపి మొత్తం 138 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 556 కౌంటింగ్ హాళ్లు, 6,831 టేబుళ్లు సిద్ధం చేశారు. ప్రతి టేబుల్కు ఒక సూపర్వైజర్, ఇద్దరు సహాయకులతో పాటు భారీగా సిబ్బందిని నియమించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను లెక్కిస్తారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీటీవీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డులు ఉన్న ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించనున్నారు.

కూటమి, వైసీపీకి ప్రతిష్ఠాత్మకం

రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న స్థానిక ఎన్నికలు కావడంతో ఈ పుర ఫలితాలు అధికార, విపక్షాలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. 92 పట్టణ స్థానిక సంస్థలకు జరిగిన ఈ ఎన్నికల్లో నవంబర్ 1న సుమారు 60.96% పోలింగ్ నమోదైంది. 13 మేయర్, 70 మున్సిపల్ చైర్పర్సన్ పదవులతో పాటు, కార్పొరేషన్లలో 804 డివిజన్లు, మున్సిపాలిటీలలో 2,382 వార్డుల భవిష్యత్తు రేపటి కౌంటింగ్తో తేలనుంది. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది

-మొదటిపేజీ తరువాయి

వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ), ఆధునిక టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించుకోవడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను వెంటనే కేంద్రానికి పంపించాం" అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో వంటి తీవ్ర కరవు పరిస్థితులు నెలకొంటే, మరోవైపు కోస్తా ప్రాంతం వరుస తుపానులతో అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్నబ్ తుపాను మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే 'మురసు' రూపంలో మరో తుపాను ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. తుపాను ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు. ముఖ్యంగా కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని తెలిపారు. కరవును తట్టుకునేందుకు రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహిస్తుంటే, ఇప్పుడు ఆ పంటలు కూడా తుపానుల బారిన పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆక్వా కల్చర్ రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లిందని, మత్స్యకారుల పడవలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో హుద్ హుద్, తిత్లీ, మొంథా వంటి తుపానులు కూడా రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశాయని ప్రస్తావించారు. ప్రస్తుతం 7 వేల మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని, సహాయక చర్యలను ఆర్టీజీఎస్ ద్వారానే పర్యవేక్షిస్తున్నామని సీఎం వివరించారు. కేంద్ర బృందం త్వరితగతిన తమ సిఫార్సులను కేంద్రానికి అందించి, రాష్ట్రానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కేంద్రం అందించే సత్వర సాయం, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఎంతో ఊరటనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి

-మొదటిపేజీ తరువాయి

అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ నిరంతరం చర్చించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పులివెందులలో హింస సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినా కూటమి నేతలు సంయమనం పాటించారని అభినందించారు. త్వరలో జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఒకవైపు ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ, మరోవైపు 'అర్నబ్', 'మురసు' తుపానుల సహాయక చర్యలను సమర్థంగా చేపడుతున్నామని, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను గాడిలో పెట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబరు 5న జరగనుండగా, నవంబరు 7న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

1300 కే ఏపీలో ధరణి రైస్

రాజమండ్రి : దేశవ్యాప్తంగా ఎల్నినో ప్రభావంతో బహిరంగ మార్కెట్లో బియ్యంతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా పలు రకాలకు చెందిన బియ్యం కిలో రూ. 80 నుంచి రూ.100కు చేరింది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఏపీ ప్రభుత్వం వారికి శుభవార్త చెప్పింది.భారీగా పెరుగుతున్న బియ్యం, నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు ఊరట కలిగించేలా రాయితీపై పలు రకాల వస్తువులను అందిస్తోంది. ఫైన్ రకం బియ్యంతోపాటు.. ఉల్లిపాయతోపాటు ఇతర కూరగాయలను రాయితీపై అందిస్తోంది. అయితే, ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేదలకు ఊరటనిచ్చే విధంగా రూ. 1300లకే ధరణి బ్రాండ్ 26కిలోల సన్నబియ్యం బస్తాను అందుబాటులోకి తీసుకొచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా పథకం అమలులో తిరుపతి జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లాలోని రెండు ప్రధాన రైస్ మిల్లుల నుంచి తిరుపతి జిల్లాతోపాటు చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, పుట్టపర్తి, వైఎస్ఆర్ కడప, కర్నూలు, నంద్యాల మొత్తం ఎనిమిది జిల్లాలకు ధరణి బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్నారు. ప్రతీరోజూ వేలాది క్వింటాళ్ల బియ్యం రైతుబజార్లు, పంపిణీ కేంద్రాలకు రవాణా అవుతోంది. తక్కువ ధరకు అందిస్తున్న 26కిలోల ధరణి బ్రాండ్ సన్న బియ్యం బస్తాలను అర్హులైన ప్రతీఒక్కరికీ పంపిణీ చేయాలనే లక్ష్యంతో ఆధార్ కార్డుతో అనుసంధానం చేశారు. బస్తాను పొందే వినియోగదారుని పేరు, ఆధార్, ఫోన్ నెంబర్లను నమోదు చేస్తున్నారు.పాస్తా ఎంచుకోండిఇదిలాఉంటే.. ఈ ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతు బజార్లలో మాత్రమే కాకుండా మొబైల్ వాహనాల ద్వారా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలకు కూడా విక్రయాలను విస్తరించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.49, రూ.50కు విక్రయించాలని అన్నారు. మిగిలిన బియ్యం ధరలపైనా నియంత్రణ ఉండేలా చూడాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. మరోవైపు బియ్యం ధరలు అదుపులో ఉండేలా మిల్లర్లు, హోల్సేల్ వ్యాపారులతో అధికారులు చర్చిస్తున్నారు. కొన్నిరకాల బియ్యం ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే పనిలో ఉన్నారు.

ఆలమూరులో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సన్నాహక ఏర్పాట్లు

పీఓ, ఏపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం

ఆలమూరు,నవంబర్ 2(మీ వార్త ప్రతినిధి) మండల కేంద్రమైన ఆలమూరులో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు సన్నాహక ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక డాక్టర్ బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో పోలింగ్ అధికారులు (పీఓ), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీఓ)లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలమూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) లక్ష్మీ ప్రత్యూష, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి (ఏఆర్వో), ఎంపీడీవో ఎ. రాజు ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధుల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల నియమ నిబంధనలు, పోలింగ్ కేంద్రాల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా



నిర్వర్తించాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విధులకు కేటాయించిన పీఓలు, ఏపీఓలతో పాటు ఎంఈవోలు అప్పాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి కూటమి అభ్యర్థులను గెలిపించండి.





ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

జీలుగుమిల్లి (మీ వార్త ప్రతినిధి) మండలంలోని పాలచర్ల, చంద్రమ్మకాలనీ, సిర్రివారిగూడెం, బర్రింకాలపాడు, తాటియకులగూడెం గ్రామాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం భారీ ర్యాలీ, రోడ్‌షో నిర్వహించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా గ్రామాల్లోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి జడ్పీటిసి అభ్యర్థి కుంజా నాగమణి ఎంపీటీసీ అభ్యర్థులు కారం సుజాత, జాస్తి హేమ ను గెలిపించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజలను కోరారు. సోమవారం పలు గ్రామాల్లో నిర్వహించిన ర్యాలీలు, రోడ్‌షోలకు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమవుతూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు . జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణి గు రవికుమార్. టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయికృష్ణ. జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము. ఏఎంసి డైరెక్టర్ గద్దె సుబ్రమణ్యం. టిడిపి నాయకులు మో డియం వెంకటకృష్ణ. జాస్తి సత్యనారాయణ. కూరం వెంకటేశ్వరరావు. గారపాటి శ్రీను. బోలగాని అఖిల్. ఉండవల్లి కిరణ్. రాయి సుబ్బారావు. వనమా రాంబాబు. సి(రి శ్రీను . కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆర్నబ్ తుపాన్ బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో నిరాశరులైన తుఫాను బాధితులకు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సీఈఓ గాడి బాలు, అధ్యక్షులు సిదరి శ్రీను.. ఆర్నబ్ తుపాన్ ప్రభావంతో నిరాశ్రులై ,ఇబ్బందులు ఎదుర్కొంటున్న అల్లూరి జిల్లాలోని .జి.మాడుగుల .చింతపల్లి .పాడేరు. మూడు మండలాల్లో మొత్తం 42 గ్రామాలకు గాను 366 మంది ఆదివాసీ కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ. ముఖ్యంగా ఆహార ధాన్యాలు, మరియు ఇతర అవసరమైన సరుకులను పంపిణీ చేసి బాధిత కుటుంబాలకు కొంతమేర ఉపశమనం కల్పించి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో గిరిజన మరియు





మారుమూల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి తక్షణ సహాయం అందించడమే .ఆర్ డి ఎస్ ఎస్. సంస్థ ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా బాధితులకు సహాయం అందించడమే కాకుండా, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవాలనే .ఆర్ డి ఎస్ ఎస్. సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం మనందరి బాధ్యతఅని తెలిపారు...
ఈ కార్యక్రమంలో కిల్లో భాస్కర్ కో ఆర్డినేటర్ వంతల రాజు కో ఆర్డినేటర్ సీదరి వికాస్ ఆఫీస్ అడ్మిన్‌తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన ధార్మిక చైతన్యం -- ఉప్పలకలవగుంటలో రుద్రార్చన, సింధూరార్చన

పెడన , నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి)
విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి సహకారంతో పెడన మండలం ఉప్పలకలవగుంట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ, గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, మహిళలను ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేయడం, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం లక్ష్యంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళల భాగస్వామ్యంతో ఆధ్యాత్మిక కార్యక్రమం... ఉప్పలకలవగుంట గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 23 మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహిళల భాగస్వామ్యం ధార్మిక కార్యక్రమాలకు మరింత శోభను తీసుకురావడమే కాకుండా, కుటుంబాల్లోనూ గ్రామీణ సమాజంలోనూ ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడానికి దోహదపడుతుంది.
గ్రామస్థులను ధార్మిక కార్యక్రమాల ద్వారా ఏకతాటిపైకి తీసుకురావడం, పరస్పర సోదరభావాన్ని పెంపొందించడం, హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను భావితరాలకు అందించడం ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం.
ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యదర్శి వరై రాజశేఖర్, ప్రసన్న ఆంజనేయులు, జిల్లా కార్యాలయ ప్రముఖ్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్



కృష్ణా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి పివిఎస్ నాయుడు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గ్రామస్థుల సహకారంతో ఇటువంటి ధార్మిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా హిందూ సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంతోపాటు, మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి, సమాజంలో సామాజిక సమరసతను మరింత బలోపేతం చేయవచ్చని వారు ఆకాంక్షించారు.
గ్రామగ్రామాన ధార్మిక చైతన్యమే లక్ష్యం...
విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ధార్మిక కార్యక్రమాలను విస్తరించడం, మహిళలను ధర్మాచరణలో భాగస్వాములను చేయడం, సమాజంలోని అన్ని వర్గాల మధ్య సోదరభావాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

నేడు కూటమి పార్టీ ఆధ్వర్యంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దత్తు గా బైక్ ర్యాలీ



టి నరసాపురం, నవంబర్ 2 (మీ వార్త విలేఖరి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసి లను గెలిపించాలని కోరుతూ వారికి మద్దత్తు గా 1000 మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ర్యాలీ కి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకర్ చైర్మన్ బరగం శ్రీనివాసరావు హాజరుకానున్నరని నేడు బొర్రంపాలెం అడ్డరోడ్డు నుంచి సుమారు 1000 మోటార్ సైకిళ్లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ మల్లుకుంట నుంచి ప్రారంభమై బొర్రంపాలెం మీదుగా టి. నరసాపురం, గండిగూడెం పాల కేంద్రం, హైస్కూల్ మీదుగా మక్కినవారిగూడెం, మర్రిగూడెం వరకు కొనసాగి ముగుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు అయన తెలిపారు.

ప్రమాద బాధిత టీడీపీ నా యకుడికి చిన్నబాబు ఆర్థిక చేయూత

చొల్లంగి శ్రీనివాస్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేల సాయం



ఆలమూరు, నవంబర్ 2(మీ వార్త ప్రతినిధి) ఆపదలో ఉన్న పార్టీ నాయకులకు అండగా నిలుస్తూ పెనికేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు తన సహృదయతను చాటుకున్నారు. ప్రమాదవశాత్తు గాయపడి కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ నాయకుడు చొల్లంగి శ్రీనివాస్‌ను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య చికిత్సకు అవుతున్న ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనుకోని ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.కష్టాల్లో ఉన్నవారిని గుర్తించి, వారికి అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడం ద్వారా ఈదర చిన్నబాబు తన సేవాభావాన్ని చాటుకుంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఆయన అందించిన ఆర్థిక సహాయంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

అమలాపురం డిపో నుండి తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయ ఉత్సవాలకు ప్రత్యేక బస్సు



అమలాపురం,మీ వార్త ప్రతినిధి, నవంబర్, 2 అమలాపురం డిపో నుండి తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన తిరువణ్ణామలై అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న కార్తీక మహాదీపం ఉత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్‌టీసీ అమలాపురం డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు డిపో మేనేజర్ ఐ. ప్రేమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలు నవంబరు 12 నుంచి నవంబరు 28 వరకు రగనున్నాయి. అమలాపురంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి తిరువణ్ణామలైకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ - 7013868687, రిజర్వేషన్ కౌంటర్ 9959225576, ఎంక్వరి కౌంటర్ 9959225550 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

గోకవరం, బుద్ధలపాలెం ఎంపిటిసి సెగ్మెంట్లలో ఎన్నికల ప్రచారం

గోపు సత్యనారాయణ



మచిలీపట్నం నవంబర్ 2(మీ వార్త ప్రతినిధి) గోకవరం, బుద్ధలపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్లలో జడ్పీటీసీ అభ్యర్థితో కలిసి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, గోకవరం మరియు బుద్ధలపాలెం ఎంపిటిసి అభ్యర్థుల గాజు గ్లాసు గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలను కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెండు భానుమూర్తి, లంకే శేషగిరి, తలారి సోమశేఖర్, కుంచె దుర్గా ప్రసాద్, పరింకాయల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు

ఎంపీటీసీ అభ్యర్థి పొన్నాడ రామచంద్రరావు



పెంటపాడు నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) రాజకీయాలు సామాన్య ప్రజలకు సేవ చేసేందుకు ఉపయోగపడాలే తప్ప, తమ వ్యక్తిగత స్వార్థాలకు వినియోగించరాదని మీనవల్లూరు, రామచంద్రపురం ఎంపీటీసీ (జనసేన) అభ్యర్థి పొన్నాడ రామచంద్రరావు అన్నారు. సోమవారం ఆయన మీనవల్లూరు, రామచంద్రపురం లో పెంటపాడు మండలం జడ్పిటిసి (జనసేన) అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన లక్ష్యం అన్నారు. తనకు ఎంపిటిసి అభ్యర్థిగా ప్రజలు అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థిగా పొన్నాడ రామచంద్రరావు కు, జడ్పిటిసి అభ్యర్థిగా తన బుద్ధి రవికిరణ్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిబిఆర్ విద్యాసంస్థల అధినేత తనబుద్ధి భోగేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉరివి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తలు

లింగం నాగేశ్వరరావు అంకెం లక్ష్మీ శ్రీనివాస్



పెడన నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ ప్రచార ర్యాలీలో పెడన మండలం కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు , జనసేన పార్టీ ఎంపిటిసి అభ్యర్థి శ్రీ చిన్నం నాని తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కూటమి పార్టీలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన జనసేన పార్టీ సమస్వయకర్తలైన ,శ్రీ లింగం నాగేశ్వరరావు మరియు శ్రీ అంకెం లక్ష్మీ శ్రీనివాస్ ,ఈ ర్యాలీలో కూటమి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు మరియు ఉరివి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎంపీటీసీ అభ్యర్థి గంపా సత్యశ్రీ అనిత



పెంటపాడు నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) మండలంలోని కస్పా పెంటపాడు కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న గంపా సత్య శ్రీ అనిత తనను ఎంపీటీసీ అభ్యర్థినిగా గెలిపిస్తే తమ గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన గ్రామ పెద్ద తోట గోపి కి కృతజ్ఞతలు తెలిపారు. కస్పా పెంటపాడు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిందని సంక్షేమం అభివృద్ధి రెండూ రెండు కళ్ళలా సాగుతున్నాయని, కస్పా పెంటపాడు గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎనలేని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అభివృద్ధికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధిని చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలైనా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, త్రాగినీటి సమస్యను తొలగించి ప్రజలకు సురక్షిత మంచినీటిని అందజేస్తామన్నారు. ఎంపీటీసీ అభ్యర్థినిగా తనకు సైకిల్ గుర్తుపై, జడ్పిటిసి అభ్యర్థిగా తనబుద్ధి రవికిరణ్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంతం శివరామకృష్ణ, ముత్యాల పండు, అల్లాడి కృష్ణ, ఆదిరెడ్డి శివ, నాలం అబ్బులు, అల్లాడి వెంకట్రావు, మంచాల సత్తిబాబు, మల్లెల ప్రసాద్, మెరిపే రాజు, కాకి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న కూటమి అభ్యర్థులు



కృత్తివెన్ను నంబర్ 2 (మీ వార్తా ప్రతినిధి) మండల పరిధిలోని చెరుకుమిల్లి,యండపల్లి గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు పిన్నెంటి వెంకట సూర్యకుమారి, గరికపాటి శ్రీలత ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు.



రౌతులపూడి నవంబర్ 2:(మీ వార్త న్యూస్ ప్రతినిధి) కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు రౌతులపూడిలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ఐ పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా రౌతులపూడి మండలం లో పోటీ చేయుచున్న కొరుప్రోలు సుకన్య తరపున ప్రచారం నిర్వహించారు. అనంతరం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతి ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్నామని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఉత్సాహం చూపుతున్నారని ప్రతి మున్సిపాలిటీలో పోటీ చేస్తున్నామన్నారు. 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్లో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేసామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు వలస కూలీలకు ఉపాధి కల్పించమన్నారు డ్వాక్రా మహిళలకు ఇన్సూరెన్స్ 69 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీ ఇదేనని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల తప్ప తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఏ ఒక్కటి కూడా కొత్త పరాశక్తిని ప్రారంభించ లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు తర్వాత వచ్చిన చంద్రబాబు నాయుడు కానీ జగన్ కానీ పూర్తి చేయలేదని 12 సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి స్పెషల్ కేటగిరి స్టేటస్ ఉన్నప్పటికీ దాని గురించి ఎవరో పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు ఉన్నటువంటి నేతలకు దూరదృష్టి లేదని కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బలపడుతోందన్నారు.జరగబోవు ఎన్నికలు పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా పల్లెం రాజు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి వెంకట్రావు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

జి.మాడుగులలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



జి.మాడుగుల(మీ వార్త ప్రతినిధి) ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రం జి.మాడుగులలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జి.మాడుగుల సీఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సాయిరాం పడాల్, పోలీసు సిబ్బంది, ఏపీఎస్పీ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని ఈ సందర్భంగా చాటి చెప్పారు. ప్రజల్లో భద్రతా భావం కల్పించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు సీఐ లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

కూటమి అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి నాంది .

ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ .



జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి) కూటమి జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి నాంది పలుకుతుందని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పి రాజవరం లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటికి ప్రసారం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. జడ్పిటిసి అభ్యర్థి కుంజ నాగమణి, తాటాకులగూడెం ఎంపీటీసీ అభ్యర్థి జాస్తి హేమ ను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ని వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరావు. టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి. నాయకులు గూడపాటి పుల్లయ్య. మో డియం వెంకటకృష్ణ. జాస్తి సత్యనారాయణ. వెలగల అజయ్. దొంగ మురళి. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి .

తెల్లం రాజ్యలక్ష్మి .



జీలుగుమిల్లి,(మీ వార్త ప్రతినిధి) జీలుగుమిల్లి మండలం లో జడ్పిటిసి అభ్యర్థి కోర్స సూరమ్మ , ఎంపీటీసీ అభ్యర్థి గంగుల రమేష్, మామిళ్ళ మీనాక్షి అభ్యర్థులను గెలుపు కోసం గడప గడపకు వెళ్లి ఓటర్లను కలుసుకుని ప్రచారం చేస్తూ ఓటు వేయాలని నియోజకవర్గ నాయకురాలు తెల్లం రాజ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులకు రెండు ఓట్లపై ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేదల కోసం వారి సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ అని, తమను గెలిపిస్తే "మిమ్మల్ని మీరు" గెలిపించుకున్నట్టేనని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం గెలిపించి, నిజాయితీగల పాలనకు బాటలు వేయలని అన్నారు. ఈ ప్రచారంలో వైసిపి మండల అధ్యక్షులు సంద ప్రసాద్, నాయకులు బోధ శ్రీనివాసరెడ్డి, ఘంటసాల గాంధీ, చాట్రాతి భవాని శేఖర్, సూరిశెట్టి ఏసుబాబు,చిట్టి బొమ్మ శ్రీనివాసరావు, నేరుసు నరేంద్ర, కొప్పుల ప్రసాద్. నారగాని బుజ్జి .తదితరులు పాల్గొన్నారు.

కుర్తి వెన్ను మండలం కోటమీ అభ్యర్థుల ప్రచారం ఎంపీటీసీ, జడ్పిటిసి



కుర్తి వెన్ను నంబర్ 2 (మీ వార్తా ప్రతినిధి) ఈ రోజు కృత్తివెన్ను మండలం సోమవారం న చెరుకుమిల్లి,యండపల్లి ఎమ్ పీ టీసీ ,జెడ్ పి టీసీ అభ్యర్థి పిన్నెంటి వెంకట సూర్యకుమారి, గరికపాటి శ్రీలత,కి గాజు గ్లాసు,గుర్తుకు ఓట్లువేసి గెలిపించి వలసినదిగ. ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థి సుర్యకుమారి,మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు,

గూడూరు మండలం, ఆకుమర్రు గ్రామంలో

కూటమి ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన!



గూడూరు నవంబర్ 2(మీ వార్త ప్రతినిధి) గూడూరు మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థిని చూడడం నాంచారమ్మ, రామరాజు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బొల్లా రాజేష్ మరియు కూటమి నాయకులతో కలిసి ఆకుమర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి విశేష ఆదరణ, అపూర్వ స్పందన లభించింది.ఆకుమర్రు లో వెల్లివిరిసిన కూటమి ప్రచార ఉత్సాహం... గూడూరు మండలంలో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి శ్రేణులు,మన ఓటు -- సైకిల్ గుర్తుకే! మన విజయం -- కూటమి విజయమే! అని నినాదించిన పార్టీ శ్రేణులు,. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు, ప్రధాన కార్యదర్శి తోట వేణు, చోడగం శ్రీనివాసరావు, ఎన్ ఏ బేగ్, గోళ్ళ తేజ, గంజాల కృష్ణమోహన్, సంకుల శ్రీ రామకృష్ణ, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు,

"కుండ "గుర్తు కు ఓటేసి గెలిపించండి అభివృద్ధి చేస్తా

స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థి చాట్రాతి ప్రసాద్ .



జీలుగుమిల్లి,(మీ వార్త ప్రతినిధి) జీలుగుమిల్లి స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థిగా తన ఎన్నికల గుర్తు " కుండ "గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థి చాట్రాతి ప్రసాద్ ప్రజలను కోరారు. సోమవారం జీలుగుమిల్లిలో గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుసుకొని ఎన్నికల ప్రసారం చేశారు. ఈ సందర్భంగా చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామానికి అనే మౌలిక వసతులు అవసరమని వాటన్నిటిని దశలవారీగా సమకూరుస్తానని ఎన్నికల్లో ప్రసారం చేశారు. జీలుగుమిల్లి ప్రజలు ఎంపీటీసీ గా అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్, బుగ్గల శివరాం, గుజ్జు ప్రసాద్, కోలా లక్ష్మణ్, కోర్ల రామయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

చూటూరులో జనసేనకు జైకొట్టిన గ్రామస్తులు..





పవన్ కళ్యాణ్ ఆశయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

చింతూరు, నవంబర్ 2 మీ వార్త ప్రతినిధి :
చింతూరు మండలం చూటూరు గ్రామంలో జనసేన పార్టీకి భారీ మద్దతు లభించింది.గ్రామానికి చెందిన సుమారు 80 కుటుంబాలు పాయం నాగరాజు,పాయం వినోద్, కొత్తపల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో,జడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత సారథ్యంలో జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు,ఆయన ఆశయాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు.మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం జనసేన నాయకత్వంతోనే సాధ్యమనే నమ్మకంతో పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,పార్టీ అభ్యర్థుల విజయానికి తమ వంతు సహకారం అందిస్తామని నూతనంగా చేరిన కుటుంబాలు వెల్లడించాయి. చూటూరు గ్రామంలో 80 కుటుంబాలు జనసేనలో చేరడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ నాయకులు కాకి స్వామి,రాగల సురేష్, జడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత,ప్రధాన కార్యదర్శి బేడే సతీష్,మీడియం రమణమ్మ,మండల యువజన నాయకులు మల్లిపూడి సతీష్,పయ్యాల ప్రవీణ్,పాయం నాగరాజు, కొత్తపల్లి దుర్గాప్రసాద్, సవలం వినోద్,పాయం వినోద్,పాయం లక్ష్మణరావు,పాయం రామయ్య,సవలం ముత్తయ్య,పూరి రవి, సరియం రవి తదితరులు పాల్గొన్నారు.

చింతూరు మండలంలో టీడీపీలోకి భారీగా చేరికలు..





కుయుగురు.ఏ.జి. కోడేరు గ్రామాల పరిధిలో పార్టీలో చేరిన 120 కుటుంబాలు

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరిక

చింతూరు,నవంబర్ 2 మీ వార్త ప్రతినిధి : చింతూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పెరుగుతోంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. తాజాగా మండలంలోని రెండు ప్రాంతాల నుంచి మొత్తం 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి.మండలంలోని కల్లేరు పంచాయతీ పరిధిలో గల కుయుగురు గ్రామానికి చెందిన తెల్లంగుంపు, బంధంగుంపు నుంచి సుమారు 50 కుటుంబాలు, ఏ.జి. కోడేరు గ్రామ పరిధిలోని బోరు గుంపు నుంచి 70 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి.ఈ సందర్భంగా చింతూరు మండల టీడీపీ అధ్యక్షుడు మహమ్మద్ జమాల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు,మల్లెల వెంకటేశ్వరరావు తదితర నాయకుల సమక్షంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కుయుగురు ప్రాంతంలో ఎంపీటీసీ అభ్యర్థి కారణం మూతయ్య, గ్రామ పెద్దలు తెల్లం రామిశెట్టి, మంగయ్య,ముర్రం రమేష్, తెల్లం భీమరాజు,సోడి పాపారావు,టీడీపీ నాయకులు సత్తిబాబు, సావిత్రి,కారం మనోజ్, కారణం లక్ష్మణ్,సుమన్ తదితరుల ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.అదేవిధంగా ఏ.జి. కోడేరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బాబూరావు, ప్రసంగి,బత్తుల శ్రీను, సీతారామ్,ఆలీ,మాజీ ఎంపీటీసీ జల్లి లావణ్య, జల్లి సుధీర్ తదితరుల ఆధ్వర్యంలో బోరు గుంపు కుటుంబాలు పార్టీలో చేరాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కుయుగురు గ్రామస్తులు తమ ప్రాంతంలోని పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా,వాటిని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మండల టీడీపీ అధ్యక్షుడు జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు.

నేడే మున్సిపల్ ఓట్ల లెక్కింపు....భద్రత కట్టుదిట్టం





ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు

ఏలూరు, నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి):.
మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ కేంద్రం పరిశీలన తో పాటు ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి. కౌంటింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల పరిశీలించారు.కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేడు సీఆర్ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న నేపథ్యంలో, కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఐఏఎస్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్మోటేశ్వర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్ లో భద్రతా ఏర్పాట్లు, అధికారుల రాకపోకలు, అనుమతి కలిగిన వ్యక్తుల ప్రవేశం, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలను సమీక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి అని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై కౌంటింగ్ కేంద్రంల వద్ద బారి భద్రత ను ఏర్పాటు చేశారు. డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ కౌంటింగ్ కేంద్రము ను పరిశీలించిన అనంతరం డీఎస్పీమాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సమయంలో కేంద్రం లోపల, వెలుపల పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.
ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి కలిగిన అధికారులు, సిబ్బంది, అభ్యర్థుల ప్రతినిధులను మాత్రమే సంబంధిత ప్రాంతాల్లోకి అనుమతించాలని, అనధికార వ్యక్తులు కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌ను నిర్దేశిత ప్రాంతాల్లోనే జరిగేలా చూడాలని సూచించారు. అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడే జనాన్ని నియంత్రిస్తూ, పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఫలితాల అనంతరం కూడా భద్రతకు ప్రాధాన్యం ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విజయోత్స వాలు, ఊరేగింపుల విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సంబంధిత అధికారుల ఆదేశాలు, అమల్లో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.
కౌంటింగ్ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఏదైనా అవాంఛనీయ పరిస్థితి తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.
రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల పట్ల ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణే లక్ష్యం
ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా జరిగేలా ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు.
కౌంటింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ తెలిపారు.

అభివృద్ధిని గెలిపించండి ఎమ్మెల్యే బొలిశెట్టి





పెంటపాడు నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) పెంటపాడు మండలంలో కూటమి ప్రభుత్వం బలపరిచిన జనసేన పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ ను, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులను కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం పెంటపాడు మండలంలో అభ్యర్థులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెంటపాడు, వల్లూరుపల్లి, రాచర్ల, రావిపాడు, చింతపల్లి, కోరుమిల్లి, బి కొండేపాడు, మీనవల్లూరు, రామచంద్రపురం, అల్లంపురం గ్రామాలలో జడ్పిటిసి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలంటూ సుడిగాలి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుతో గ్రామాలు మరింత అభివృద్ధి సాధిస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నిరంతరం ప్రజల మధ్యనే తిరుగుతూ అభివృద్ధిని పరిశీలిస్తున్నామన్నారు. గ్రామాలకు అవసరమయ్యే ప్రతి పనిని కూడా ఆ ప్రాంతాలలోని కూటమి నాయకులతో చర్చించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే అభివృద్ధిని అనునిత్యం వారు తనతో చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి బలపరిచిన జడ్పిటిసి అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ (గాజు గ్లాసు), ఎంపీటీసీ అభ్యర్థులను ఆయా గ్రామాల పరిస్థితులను బట్టి కూటమి గురుతులైన గాజు గ్లాసు, సైకిల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ, జెడ్పీటీసీ అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్, జనసేన పార్టీ పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, తోట రాజా, కసిరెడ్డి మధులత, తిరుమల శెట్టి రమణ, చీపురుపల్లి సాంబ శివ శంకరరావు, బేతిన గిరిధర్, గాడి వెంకటరమణ, దంగేటి రామారావు, జాలాది భారతి, పొన్నాడ రామచంద్రరావు, మైలవరపు పెదబాబు, పసల కొండా, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, కోడే కాళీ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

మీ ప్రాణం మీ కుటుంబానికి ముఖ్యం.. హెల్మెట్ ధరించండి

ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు





ఎటపాక, నవంబర్ 02 (మీ వార్త ప్రతినిధి): రోడ్డు భద్రతా నిబంధనల అమలులో ఎటపాక పోలీసులు సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చలాన్లు వేసి జరిమానాలు వసూలు చేసే విధానానికి భిన్నంగా, మానవతా దృక్పథంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిధిలోని నెల్లిపాక ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద సోమవారం ఎటపాక పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్దే ప్రత్యేకంగా హెల్మెట్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి జరిమానాలు విధించకుండా, అక్కడికక్కడే నాణ్యమైన హెల్మెట్లను కొనుగోలు చేసేలా ప్రోత్సహించారు. అనంతరం వారు హెల్మెట్ ధరించిన తర్వాతే గమ్యస్థానాలకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. అప్పలరాజు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైనదని, చలానాల భయంతో కాకుండా ప్రాణ రక్షణ కోసమే హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలు నిలపడంలో హెల్మెట్ రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. కేవలం పోలీసుల తనిఖీల కోసమో, జరిమానాలు తప్పించుకోవడానికో కాకుండా స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కుటుంబ సభ్యుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఎస్. సునీత, బి. శ్రీ లక్ష్మీ లత , ఎం.నిరోషా,ఎం జయ, పోలీసు సిబ్బంది, స్థానిక వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

కుకునూరు నవంబర్ 02(మి వార్తా ప్రతినిధి) ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలవరం డీఎస్పీ కుక్కునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నితమైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సున్నితమైన ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షిస్తూ, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లతో



సమావేశమైన డీఎస్పీ ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాల నిర్వహణపై చర్చించారు. అవసరమైన ప్రాంతాల్లో తగిన సంఖ్యలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి అంశంలో అప్రమత్తత పాటించాలని పేర్కొన్నారు.
ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్య పండుగైన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది.

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పూర్తి పారదర్శకత, కచ్చితత్వం పాటించాలి





కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, నవంబరు 2(మీ వార్త ప్రతినిధి) కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు,కౌంటింగ్ అధికారులకు స్వయంగా శిక్షణ ఇచ్చి, సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీరెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, పూర్తి కచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీ డీకే బాలాజీ కౌంటింగ్ అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు, అనుమానాలకు తావులేకుండా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ సిబ్బందికి సోమవారం జిల్లా వ్యాప్తంగా మూడు కేంద్రాల్లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించి, కౌంటింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీ, ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం, పెడనలోని సెయింట్ విన్సెంట్ పల్లోట్టి హైస్కూల్‌లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు అనేది ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన దశ అని, ఈ బాధ్యతను నిర్వహించే ప్రతి అధికారి పూర్తి అప్రమత్తతతో, సంయమనంతో వ్యవహరించాలన్నారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులకు, వారి ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియపై పూర్తి విశ్వాసం కలిగేలా అధికారులు తమ ప్రవర్తనను, విధి నిర్వహణను పారదర్శకంగా ఉంచుకోవాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో అధికారులు వ్యవహరించాల్సిన తీరు, ఎదురయ్యే ప్రాక్టికల్ సమస్యలు, వాటిని పరిష్కరించుకునే విధానాలపై కలెక్టర్ స్వయంగా వివరించారు. ముఖ్యంగా కౌంటింగ్ హ్యాండ్‌బుక్‌లో పొందుపరిచిన సూచనలు, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి అధికారి క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వాటికి అనుగుణంగానే విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఓట్ల లెక్కింపులో పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:ప్రతి ఓటును నిబంధనల ప్రకారం పరిశీలించి, చెల్లుబాటు అయ్యే ఓట్లను అభ్యర్థుల ఏజెంట్లకు స్పష్టంగా చూపించిన అనంతరం మాత్రమే లెక్కింపులోకి తీసుకోవాలి.లెక్కించిన ఓట్లను నిర్ణీత విధానం ప్రకారం 25 ఓట్ల చొప్పున కట్టలుగా ఏర్పాటు చేసి భద్రపరచాలి.చెల్లుబాటు అయ్యే, చెల్లుబాటు కాని ఓట్ల విషయంలో ఎన్నికల నిబంధనలను, హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శకాలను అనుసరించాలి.కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, అభ్యర్థులు, ఏజెంట్లకు ఎలాంటి సందేహాలు కలగకుండా పారదర్శకత పాటించాలి.ఏదైనా సందేహం లేదా సమస్య ఎదురైతే తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, సంబంధిత ఆర్ ఓ మార్గదర్శకత్వంలో నిబంధనల ప్రకారం పరిష్కరించుకోవాలి.కౌంటింగ్ ప్రక్రియలో వేగం కంటే కచ్చితత్వానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ఆలస్యమైనా ఫర్వాలేదు కానీ, ప్రతి ఓటును జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా లెక్కింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత జవాబుదారీతనంతో నిర్వర్తించాలని, ఎన్నికల ఫలితాల విశ్వసనీయత కౌంటింగ్ సిబ్బంది పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.మచిలీపట్నం, ఉయ్యూరు, పెడన మూడు శిక్షణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, కౌంటింగ్ సిబ్బందికి ఎదురయ్యే ప్రాక్టికల్ ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని, వాటికి సులభమైన పరిష్కార మార్గాలను వివరించారు. కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తూ, సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన పని తీరును పెంపొందించేలా సూచనలు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమాల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలు), మున్సిపల్ కమిషనర్లు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం గిరిజనుల డోలి మోత కష్టాలు వర్ణనాతీతం.



అనంతగిరి,నవంబర్ 02 (మీ వార్త)
అల్లూరి జిల్లాలోని పలు గ్రామాల్లో రహదారి సౌకర్యం లేక గిరిజనుల డోలిమోత కష్టాలు వర్ణనతీతం,అత్యంత హృదయ విదారకం.అనంతగిరి మండలంలోని పెదకోట పంచాయతీ పరిధి చింతలపాలెం గ్రామానికి చెందిన పెండేల.రామన్న అనే గిరిజనుడు కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు.గ్రామానికి రహదారితోపాటు,వాగుపై వంతెన లేక అంబులెన్స్ రాలేదు.కుటుంబీకులు డోలికట్టి రామన్నను చింతలపాలెం నుంచి కొండలు గుట్టలు దట్టమైన అడవులు ప్రమాదకరమైన వాగు దాటుకుంటూ రేగులపాలెం వరకు 7 కిలోమీటర్లు మోసుకెళ్లారు.అక్కడ్నుంచి 108 అంబులెన్స్ లో పినకోట పిహెచ్సికి తరలించారు.గ్రామానికి చెందిన దేముడు మాట్లాడుతూ..చింతలపాలెం గ్రామానికి రహదారితో పాటు కొండ వాగుపై వంతెన లేకపోవడం గిరిజన పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పురిటినొప్పులతో బాధపడే గర్భవతులను,తీవ్ర అనారోగ్యానికి గురైన వృద్ధులను లేదా ప్రమాదాల బారిన పడిన వారిని ఆస్పత్రికి చేర్చడం ఒక పెద్ద యుద్ధమే అవుతుందన్నారు.ఎండనక వాననక గిరిజనులు తమ ప్రాణాలు కాపాడుకోవడానికి డోలి యాత్ర చేస్తున్నామన్నారు.సమయానికి వైద్యం అందక ఆసుపత్రికి చేరుకునేలోపే ఎంతోమంది గర్భిణులు రోగులు డోలిలోనే కన్ను మూసిన సంఘటనలున్నాయన్నారు.పురిటి నొప్పులు భరించలేక దారిలోని ప్రసవాలు జరిగి తల్లి బిడ్డ మరణిస్తున్న ఉదంతాలు సమాజానికి తీరని మచ్చగా మిగులుతున్నాయని వాపోతున్నారు. చనిపోయిన వారి మృతదేహాలను సైతం తిరిగి గ్రామానికి తీసుకెళ్లడానికి ఇదే డోలిని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వాలు మారుతున్న పాలకులు హామీలు గుప్పిస్తున్నా గిరిజనులరాతలు మారడం లేదన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి చింతలపాలెం గ్రామానికి రహదారితోపాటు వాగుపై వంతెన నిర్మించి తమ దశాబ్దాల నాటి కష్టాలు తీర్చాలని ఆయన వేడుకున్నారు.

భద్రవరంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం.

ప్రత్తిపాడు నియోజకవర్గం.





ఏలేశ్వరం.నవంబర్ 02(మీ వార్తా ప్రతినిధి):ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి పార్టీల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది.కూటమి జడ్పీటీసీ అభ్యర్థి పైలా సుభాష్ చంద్రబోస్,ఎంపీటీసీ అభ్యర్థి కాటుకపల్లి సీతారత్నం తో గ్రామంలోటిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, మాజీ ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, జనసేన నేత వరుపుల సాయి కిరణ్,తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.గ్రామంలో అడుగడుగునా అపూర్వ స్పందన లభించింది.పలు ప్రాంతాల్లో మహిళలు అభ్యర్థులకు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రజల నీరాజనాలు, కార్యకర్తల నినాదాలతో ప్రచార ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా పైలా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తారని స్పష్టం చేశారు. కేంద్రం లో నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని అన్నారు.ఈ నెల 5వ తేదీన జరిగే జడ్పీటీసీ ఎన్నికలో ఏలేశ్వరం మండలం జడ్పీటీసీ గా నాకు కమలం గుర్తుపై, మరియు భద్రవరం ఎంపిటిసి అభ్యర్థి సైకిల్ గుర్తుపై,కూటమి బలపరిచిన అభ్యర్థులను ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలోకూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల బ్రిక్స్ వారోత్సవాలు.

ప్రత్తిపాడు నియోజకవర్గం.





ఏలేశ్వరం,నవంబర్ 02(మీ వార్తా ప్రతినిధి):పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్,ఇకో-క్లబ్ ఆధ్వర్యంలో బ్రిక్స్ వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.సునీత అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిక్స్ కూటమి ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక,సామాజిక,సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారుభారత్,బ్రేజిల్ రష్యా,చైనా,దక్షిణాఫ్రికా వంటి దేశాల మధ్య పరస్పర సహకారం,ఐక్యత,అభివృద్ధి ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు.బ్రిక్స్ వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో అంతర్జాతీయ అవగాహన,ప్రపంచ పౌరసత్వ భావన, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ వారోత్సవాలు నవంబర్ 1వ తేది నుండి నవంబర్ 7వ తేదీ వరకు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రయాగ మూర్తి ప్రగడ,ఎస్కే మదీనా,వి రామ రావు,వెంకటేశ్వరరావు,ప్రవీణ్ కుమార్,వివిఎస్ ప్రసాద్,శ్రీ లక్ష్మి,బంగారాజు,అధ్యాపకేత సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ పోర్స మెంట్ దాడుల్లో హోటల్స్.....

హైదరాబాద్ : భాగ్యనగరంలో బిర్యానీ, చాయ్, రుచికరమైన వంటకాల కోసం నిత్యం వేలాది మంది క్యూ కట్టే ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్ల అసలు బండారం ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడుల్లో బట్టబయలైంది. టీజీ సేఫ్ విభాగం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 22 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో నగరంలో అత్యంత పేరుగాంచిన షాగౌస్, హోటల్ నయాబ్, మెహఫిల్, సొహైల్ వంటి రెస్టారెంట్ల వంటగదుల్లో కనిపించిన దృశ్యాలు అధికారులనే నివ్వెరపరిచాయి.ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి తీవ్రమైన అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం 14 ప్రముఖ రెస్టారెంట్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ, వాటి కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ప్రముఖ హోటళ్ల వంటగదుల్లో వెలుగుచూసిన పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, ఎక్స్‌పైరీ అయిపోయిన సరుకులను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పచ్చి మాంసాన్ని, శాకాహార వంటకాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట నిల్వ ఉంచడం, ఒకసారి వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వంటలు చేస్తుండటం బయటపడింది.అన్నింటికంటే దారుణంగా.. వంటగదుల్లో ఎలుక రెట్టలు, బొద్దింకలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండగా, కొన్నిచోట్ల కిచెన్లలో పిల్లులు తిరుగుతున్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మురుగునీటి నిల్వలు, గ్రీజుతో పేరుకుపోయిన

పాయకరావుపేటలో వర్షంలోనూ ప్రజల మధ్య హోం మంత్రి అనిత

పాయకరావుపేట అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,నవంబరు 2 : స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పాయకరావుపేట పట్టణంలోని 7 వ సెగ్మెంట్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పర్యటించారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొన్న మంత్రి, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానికులు హోం మంత్రి అనితకు ఘన స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారానికి తరలివచ్చిన ప్రజలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని హోం మంత్రి అనిత అన్నారు. పాయకరావుపేటలో నాయకత్వం ఎంతో గొప్పదని, ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకుంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి అన్నారు. పట్టణంలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నామని, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని తెలిపారు.
పాయకరావుపేట అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.
పట్టణంలోని దుర్గా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని హోం మంత్రి హామీ ఇచ్చారు.
పాయకరావుపేటలో రామాలయంతో పాటు కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తామని, అంబేద్కర్ పార్కును మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. దుర్గా కాలనీ, ఇందిరా కాలనీ, రాజీవ్ కాలనీల అభివృద్ధికి ఎప్పటికప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పాయకరావుపేట పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని హోం మంత్రి అనిత ప్రజలను కోరారు.

అభివృద్ధి సంక్షేమం వైస్సార్సీపీ తోనే సాధ్యం

పుల్లలచెరువులో ఎమ్మెల్యే ప్రచార జోరు.



పుల్లలచెరువు, నవంబర్ 2 (మీ వార్త) పుల్లలచెరువు మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వైసీపీ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమవుతుందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పుల్లలచెరువు మండల జడ్పీటీసీ అభ్యర్థి ఆవుల కోటి వీరారెడ్డి, పుల్లలచెరువు-2 ఎంపీటీసీ అభ్యర్థి తాటి కృష్ణయ్య లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. సోమవారం పుల్లలచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ప్రధాన వీధుల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ వైసీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములయ్యే నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రజల గొంతుకగా నిలిచే వైసీపీ అభ్యర్థులను గెలిపిస్తే మండల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. ఈ నెల 5వ తేదీన జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటర్లు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఆవుల కోటి వీరారెడ్డి, తాటి కృష్ణయ్యలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్ పి టి సి సభ్యులు వాగ్యానాయక్, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లింగంగుంట్ల రాములు, కొర్లకుంట జానకీ రఘు, సత్తిరెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, వేముల రవణమ్మ , శివారెడ్డి, కంచర్ల దినేష్, కుడుముల కాశయ్య, కంచర్ల ఏడుకొండలు, మండల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కాకినాడలో జరిగే 5 కి.మీ రన్ - రూ.1.32 లక్షల నగదు బహుమతులు...



రామచంద్రపురం మండలం (మీ వార్తా ప్రతినిధి నవంబర్ 2):- ఫిట్ ఇండియా హెల్దీ నేషన్ నినాదంతో కాకినాడ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 న భారీ ఐదు కిలోమీటర్ల రన్ పోటీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జనవిజ్ఞాన వేదిక నేత పెదపాటి నరసింహారావు ఆధ్వర్యంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో సంస్థ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెదపాటి నరసింహారావు మాట్లాడుతూ..రన్ ఫర్ ఎ బెటర్ టుమారో పేరుతో జరగనున్న ఈ పరుగు పందెం నవంబర్ 14(శనివారం) ఉదయం 5 గంటలకు భానుగుడి సెంటర్ లో జరుగుతుందని తెలిపారు.నాలుగు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. నిర్వాహకులు ఈ పోటీని నాలుగు విభాగాలుగా విభజించారని తెలిపారు.18 ఏళ్ల లోపు బాలురు,18 ఏళ్ల లోపు బాలికలు,18 ఏళ్లు పైబడిన పురుషులు 18 ఏళ్లు పైబడిన మహిళల క్యాటగిరీలుగా విభజించినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ. 1,32,000 నగదు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు.ప్రతి విభాగంలో ప్రథమ 6 స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేయనున్నారు. ప్రతి విభాగంలో ఫస్ట్ కు రూ. 10,000, సెకండ్ కు రూ. 8,000, థర్డ్ కు రూ. 6,000, ఫోర్త్ కు రూ. 4,000, ఫిఫ్త్ కు రూ. 3,000, సిక్స్త్ కు రూ. 2,000 చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు.నాలుగు విభాగాలకు కలిపి మొత్తం రూ. 1,32,000 విలువైన బహుమతులను అందజేస్తారన్నారు.ఈ కార్యక్రమానికి చావలి లక్ష్మీ రమణి రావు స్పాన్సర్ గా వ్యవహరిస్తున్నాని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొనే వారికి సూచనలు చేసారు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ప్రతి ఒక్కరికీ బిబ్ నంబర్ కేటాయించబడుతుందని, ఆ బిబ్ నంబర్ స్క్రీన్ షాట్ తీసుకుని మొబైల్లో భద్రపరుచుకోవాని తెలిపారు.పోటీ రోజు ఉదయం 5 గంటలకు భానుగుడి సెంటర్ కు చేరుకుని, మొబైల్లో ఉన్న బిబ్ నంబర్ చూపించి సంబంధిత బిల్ నంబర్ తీసుకోవాలని పేర్కొన్నారు. బిబ్ నంబర్ తో మాత్రమే పోటీలో పాల్గొనాలని స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు నాగు- 9948012555, ప్రసాద్- 9000060987నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది. మళ్లీ పూర్వ వైభవం దిశాగా అడుగులు వేస్తోంది. బషీర్‌బాగ్, సైఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ఎత్తయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాలు నిర్మితమవుతున్నాయి. బేగంపేట విమానాశ్రయం తరలింపు, ట్రాఫిక్ సమస్యల వంటి వివిధ కారణాలతో ఈ ప్రాంతం శోభ తగ్గినా.. ప్రస్తుతం పాత భవనాల పునర్నిర్మాణం, పరిశ్రమల భూముల వినియోగంలో మార్పుల ద్వారా సరికొత్త రియల్ ఎస్టేట్ రంగును సంతరించుకుంటోంది. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నగరంలోని కోర్ సిటీలో ఖాళీ స్థలాల లభ్యత దాదాపు శూన్యం కావడంతో డెవలపర్లు రీ-డెవలప్‌మెంట్ నమూనాపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలించే క్రమంలో, ప్రభుత్వం ఆ భూముల కేటగిరీని నివాస ప్రాజెక్టులకు మార్చడంతో భారీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. పాత ఐదంతస్తుల భవనాలు, ఫ్యాక్టరీలు, స్టూడియోలను కూల్చివేసి వాటి స్థానంలో 20 నుంచి 50 అంతస్తుల భారీ నివాస కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారు. పంజాగుట్ట, బేగంపేట, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సోమాజిగూడ, కవాడిగూడ, వీఎస్‌టీ, గోల్కొండ చౌరస్తాలలో భారీ హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి.ఐటీ కారిడార్‌తో పోలిస్తే సెంట్రల్ హైదరాబాద్‌కు ఉన్న మౌలిక సదుపాయాలే దీని పునరుజ్జీవనానికి ప్రధాన కారణం. బస్సు, ఎంఎంటీఎస్ రైలు, మెట్రో కనెక్టివిటీ అందుబాటులో ఉండడం ప్లస్ పాయింట్. కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు చేరుకునే సౌలభ్యం ఉంది. నగరంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు, కార్పొరేట్ హాస్పిటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, హుస్సేన్ సాగర్ వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలోనే ఉన్నాయి.తరతరాలుగా సెంట్రల్ హైదరాబాద్‌లోనే నివసిస్తున్న వ్యాపారవేత్తలు, ఉద్యోగుల


గ్రామాభివృద్ధే నా ధ్యేయం

ఎంపీటీసీ అభ్యర్థి గాడి వెంకటరమణ కుమార్



పెంటపాడు నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) గ్రామాభివృద్ధే తన ధ్యేయమని, రాచర్ల గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని రాచర్ల ఎంపీటీసీ (జనసేన) కూటమి అభ్యర్థి గాడి వెంకటరమణ కుమార్ అన్నారు. సోమవారం జడ్పిటిసి కూటమి అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జడ్పిటిసి అభ్యర్థి రవికిరణ్ కు, ఎంపీటీసీ అభ్యర్థి వెంకటరమణ కుమార్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధిలో అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను నిత్యం తన కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు, స్థానిక కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాచర్ల గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిందని సంక్షేమం అభివృద్ధి రెండూ రెండు కళ్ళలా సాగుతున్నాయని, రాచర్ల గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎనలేని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అభివృద్ధికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధిని చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలైనా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తానని, త్రాగినీటి సమస్యను తొలగించి ప్రజలకు సురక్షిత మంచినీటిని అందజేస్తామన్నారు. ఎంపీటీసీ అభ్యర్థినిగా తనకు,జడ్పిటిసి అభ్యర్థిగా తనబుద్ధి రవికిరణ్ కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కూటమి నాయకులు బేతిన గిరిధర్, కొండ్రెడ్డి సురేష్, కేదాసి ధర్మారావు, గట్టి రామకృష్ణ, సోమల పూరి వీరాజు తదితరులు పాల్గొన్నారు.

గుంటపల్లిలో చిక్కాల రామారావు ఎన్నికల ప్రచారం



పాయకరావుపేట, నవంబరు 2 మీ వార్త ప్రతినిధి,మండలంలోని గుంటల్లిలో వైసిపి ఎంపిటిసి అభ్యర్థి యల్ల దానకర్ణ, జెడ్పీటీసీ అభ్యర్థి చిక్కాల పద్మ రాజేశ్వరిలను గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు చిక్కాల రామారావు సోమవారం ప్రచారం చేపట్టారు. తమ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్యాల లక్ష్మణరావు, గవసాల శివ, వాడపర్తి కుసరాజు, అప్పారావు, దాసు, చిక్కాల సూర్యనారాయణ, పాండు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకర్లమూడి ఎంపీటీసీ అభ్యర్థి ఉయ్యూరు కనకదుర్గారావు గారి ఎన్నికల ప్రచారం

నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త లింగం నాగేశ్వరరావు



పెడన నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తలు శ్రీ లింగం నాగేశ్వరరావు గారు, శ్రీ వికృతి శ్రీనివాస్ బాబు మరియు టీడీపీ పార్టీ మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీ అర్జా నాగేష్ కాకర్లమూడి ఎంపీటీసీ అభ్యర్థి ఉయ్యూరు కనక దుర్గారావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎంపిటిసి టీడీపీ అభ్యర్థి శ్రీ ఉయ్యూరు కనకదుర్గా రావు ని మరియు జడ్పిటిసి అభ్యర్థి శ్రీమతి కాగిత లక్ష్మీ ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని ప్రజల్ని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు.ఈ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు జనసైనికులు మరియు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

200 మంది పోలీసు సిబ్బంది తో కౌంటింగ్ బందోబస్తు

రామచంద్రపురం డిఎస్పీ శేషు

విజయోత్సవ సంబరాలకు ప్రజలు దూరంగా ఉండాలి

శాంతియుత వాతావరణం లో కౌంటింగ్ పోలీస్ సిబ్బందికి సహకరించండి



రామచంద్రపురం మండలం (మీ వార్తా ప్రతినిధి నవంబర్ 2):- మున్సిపల్ ఎన్నికల విజయోత్సవ సంబరాలకు ప్రజలు దూరంగా ఉండాలని రామచంద్రపురం డి ఎస్పీ శేషు పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం డి ఎస్పీ శేషు మీడియా తో మాట్లాడారు. ఊరేగింపులు,డి జే లు, బాణాసంచా కాల్పులు పూర్తిగా నిషేధం ఉంద న్నారు. ప్రస్తుతం సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కొనసాగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిసిన ఆనందంతో ర్యాలీలు డీజేలు, బాణాసంచా కాల్పులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక ప్రక్క సెక్షన్ 30 పోలీస్ శాఖ అమల్లో ఉందని, మరోపక్క జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ప్రచారం చివరి దశలో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులు ర్యాలీలు జరపరాదన్నారు. ఓడిన, గెలిచిన అభ్యర్థులు ఎవరు కూడా ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. గెలుపొందిన వారు, ఓడిపోయిన వారు మన వాళ్లే కింద భావించాలాన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.. కౌంటింగ్ సందర్భంగా 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానమైన కూడల్లో, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు నిఘా పెట్టాం అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి సహకరించిన ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపిన డిఎస్పి శేషు. ఈ సమావేశం లో సి ఐ వెంకట నారాయణ, ఎస్ ఐ లు నాగేశ్వరరావు, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

చమురు రంగంలో తెలుగు సంస్థలు



దేశ సరిహద్దులకు ఆవల ప్రపంచవ్యాప్తంగా భారత వాణిజ్య విజయం అంటే సహజంగా ఐటీ రంగ దిగ్గజ సంస్థలే గుర్తుకు వస్తాయి. ఈ సంస్థలు సకాలంలో మెరుగైన సేవలు అందించి లాభాలు ఆర్జిస్తున్నాయి; భారత యువజనులకు పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నాయి; మరీ ముఖ్యంగా భారతీయుల ప్రతిభా పాటవాలకు అంతర్జాతీయంగా ఎనలేని గుర్తింపును సాధిస్తున్నాయి. ఈ కారణంగానే సమకాలీన భారతీయ వాణిజ్య విజయాలకు ఐటీ సంస్థలు ప్రతీకలుగా వెలుగొందుతున్నాయి. ఇటీవల కొంతకాలంగా ఐటీ సంస్థలకు అదనంగా భారతీయ ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల సంస్థలూ విదేశాలలో విజయవంతంగా విస్తరిస్తున్నాయి. ఇది శుభ పరిణామం. ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రపంచంలో అగ్రభాగాన నిలిచే చమురు నిక్షేపాల నెలవులు అయిన గల్ఫ్ అరబ్బు దేశాలలో ఈ సంస్థలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి.

వాస్తవానికి భారతీయ ఇంజినీరింగ్, నిర్మాణ రంగ సంస్థలకు అరబ్బు దేశాలు కొత్త కాదు. చమురు ఎగుమతి ఆరంభ కాలం (1970వ దశకం)లో టాటా గ్రూప్ భాగస్వామి అయిన అగ్రగామి కాంట్రాక్టింగ్ కంపెనీ 'షాపూర్జీ పల్లోంజీ' గల్ఫ్ దేశాలలో సివిల్ నిర్మాణాలను విరివిగా చేపట్టింది. ఈ ఎడారి దేశాలలో మట్టి సరిగ్గా అందుబాటులో ఉండదు. దీంతో అవసరమైన మట్టిని షాపూర్జీ పల్లోంజీ కంపెనీ భారతదేశం నుంచి నౌకలలో తీసుకువచ్చేది. అప్పుడే ఆ కంపెనీ యువ ఇంజినీరు ఎ.పి.జితేందర్ రెడ్డిని కూడా ఉద్యోగ వీసాపై గల్ఫ్‌కు తీసుకువచ్చింది. సుదీర్ఘకాలం అరబ్బు దేశాలలో ఉన్న జితేందర్ దేశానికి తిరిగి వెళ్లి పార్లమెంటుకు పోటీ చేసి ఎన్నికయ్యారు. ఎలక్ట్రో--మెకానికల్ రంగంలో ప్రముఖ భారతీయ సంస్థ 'ఎల్ అండ్ టీ' పూర్తి చేసిన 65 బిలియన్ డాలర్ల విలువైన పనులలో దాదాపు సగం సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతర్ దేశాలకు చెందినవే కావడం విశేషం. ఎడారి ఉష్ణోగ్రతలో ఎయిర్ కండిషన్ ఇంజినీరింగ్ భారీ కాంట్రాక్టులను ప్రపంచ దిగ్గజ బహుళజాతి సంస్థలతో పోటీపడి ఎల్ అండ్ టీ విజయవంతంగా పూర్తిచేసింది. మారుమూల ఇసుక ఎడారుల గుండా హైవోల్టేజీ విద్యుత్ లైన్ల నిర్మాణంలో కూడా ఎల్ అండ్ టీ తన విశిష్టతను చాటింది. గల్ఫ్ దేశాలలో పైపులైను వ్యవస్థ అత్యంత కీలకమైనది. నీటి వనరులు లేని ఈ ఎడారి దేశాలలో వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర తీరం నుంచి శుద్ధి చేసిన ఉప్పు నీటిని నగరాలకు సరఫరా చేయడం, చమురును నౌకాశ్రయాల వరకు రవాణా చేయడానికి పైపులు ప్రధాన ఆధారాలు. ఈ పైపుల నిర్మాణం, సరఫరా పనుల్లో భారతీయ సంస్థలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. చమురు పైపుల నిర్మాణం, నిర్వహణలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నిపుణులు పెట్టింది పేరు.

గల్ఫ్ దేశాలు అంటే చమురు, గ్యాస్‌కు మారుపేరు. ఈ దేశాలలో ప్రతి వ్యవస్థ ఈ రంగంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుసంధానమై ఉంటుంది. నిరంతర విస్తరణ, నిర్వహణ పనులు ఉండే ఈ రంగంలో ఇప్పటి వరకు భారతీయ సంస్థలు ఏవీ కూడా పోటీపడలేదు. సాధారణంగా అమెరికా, జర్మనీ, బ్రిటన్ దేశాల ఇంజినీరింగ్ సంస్థలే ఇందులో సదా అగ్రగాములుగా ఉంటాయి.

ప్రప్రథమంగా భారతీయ సంస్థలు అందునా తెలుగు రాష్ట్రాలకు చెందిన సంస్థలు చమురు రంగంలో సాహసోపేతంగా అడుగుపెడుతున్నాయి. చమురు ఉత్పాదకతలో విడుదలయ్యే వివిధ రసాయనాలను వేరు చేస్తూ నికర చమురును తీయడం ఒక ముఖ్య ప్రక్రియ. ఇందుకు అవసరమైన ప్లాంట్లను సాధారణంగా పాశ్చాత్య దేశాల సంస్థలు మాత్రమే నిర్మిస్తాయి. ఈ రకమైన నిర్మాణ పనుల కాంట్రాక్టును హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ సంస్థ కువైత్‌లో దక్కించుకుని ప్రపంచ ఇంజినీరింగ్ సంస్థలను ఆశ్చర్యానికి గురిచేసింది. 381 మిలియన్ డాలర్ల ఈ కాంట్రాక్టు చమురు రంగంలో భారతీయ సంస్థల ప్రాబల్యానికి ఒక తిరుగులేని నిదర్శనం. ఇంతకు ముందూ కువైత్ చమురు సంస్థ నౌకదానిలో 225 మిలియన్ డాలర్ల కాంట్రాక్టును మేఘా సంస్థే దక్కించుకుంది. సౌదీలో 300 కిలోమీటర్ల పైపు లైను ద్వారా మక్కా పుణ్యక్షేత్రానికి ఐదు లక్షల క్యూసెక్కుల మంచి నీరు సరఫరా చేసే అర్హత పొందిన సంస్థల జాబితాలో కూడా మేఘా ఉన్నది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రోగ్రెసివ్, రాంకీ, జి.యం.ఆర్ సంస్థలు గతంలో వివిధ రంగాలలో కొన్ని పనులు చేసినా కీలకమైన చమురు రంగంలో మేఘా ప్రవేశమే భారతీయ కంపెనీలకు ఒక కొత్త ప్రారంభమని చెప్పవచ్చు. భారత వాణిజ్య విజయాలలో ఇదొక ఉజ్వల అధ్యాయం. ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ ఐటీ సంస్థల జైత్రయాత్రను ఇంజినీరింగ్ సంస్థలూ కొనసాగించాలి.

ఆటో అమ్మకాల 'పండుగ'..
అక్టోబర్‌లో 5 లక్షలు!



పండుగ సీజన్ కలిసి రావడంతో అక్టోబర్‌లో దేశీయ ప్యాసింజర్ వాహనాల హోల్‌సేల్ విక్రయాలు రికార్డు స్థాయిలో 5 లక్షల యూనిట్ల మార్కును దాటాయి. మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి దిగ్గజ వాహన సంస్థలు తమ చరిత్రలోనే అత్యధిక నెలవారీ విక్రయాలను నమోదు చేశాయి. ఈ ఏడాది (2026) అక్టోబర్‌లో 5.25 లక్షల నుంచి 5.30 లక్షల మధ్య ప్యాసింజర్ వాహనాలు అమ్ముడై ఉండవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతేడాది ఇదే అక్టోబర్‌లో నమోదైన 4.60 లక్షల యూనిట్లతో పోలిస్తే, ఈసారి వార్షిక ప్రాతిపదికన విక్రయాల వృద్ధి 13 నుంచి 15 శాతంగా ఉంటుందని భావిస్తున్నారు. మొబిలిటీ గ్లోబల్ లైట్ వెహికల్ ప్రొడక్షన్ ఫోర్‌కాస్టింగ్ అసోసియేట్ డైరెక్టర్ గౌరవ్ వంగాళ్ మాట్లాడుతూ.. "నవంబర్ మొదటి వారంలోనే ధనత్రయోదశి, దీపావళి పండుగలు ఉండటంతో.. డిమాండ్‌కు తగ్గట్లుగా వాహనాలను అందించేందుకు ఆటో కంపెనీలు అక్టోబర్‌లోనే డీలర్లకు భారీగా స్టాక్‌ను పంపాయి. దీంతో అక్టోబర్ హోల్‌సేల్స్ గణనీయంగా పెరిగాయి. అయితే, కస్టమర్లు వాహనాలను డెలివరీ తీసుకునే ప్రక్రియ ప్రధానంగా నవంబర్‌లోనే జరగనుంది. గతేడాది పండుగ సీజన్‌తో పోలిస్తే అక్టోబర్ వాహన రిజిస్ట్రేషన్లు (రిటైల్స్) కొంత తగ్గే అవకాశమున్నప్పటికీ, నవంబర్‌లో ఇవి మరింత పుంజుకుంటాయి" అని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో దేశీయ ప్యాసింజర్ వాహనాల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 28.3 శాతం పెరిగి 20.55 లక్షల యూనిట్లకు చేరాయి.

బేసిక్ స్కూల్ కు మానవతా రూ. 30 వేల ఆర్థిక సహాయం



పెంటపాడు నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) మండలంలోని పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలకు విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు పెంటపాడు, తాడేపల్లిగూడెం మానవతా శాఖల ఆధ్వర్యంలో రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ కు తాడేపల్లిగూడెం మానవతా అధ్యక్షులు కర్రి రాజారావు, మానవత సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మజ మాట్లాడుతూ పాఠశాలల్లోని టాప్ కనెక్షన్లు, పైపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ఈ విషయాన్ని మానవత పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తదితర మానవత వారితో మాట్లాడి ఈ కార్యక్రమం చేయడం ఆనందంగా ఉందన్నారు. తాను కూడా ఒకనాటి మానవతా సభ్యురాలినే అని, మానవతా చేస్తున్న సేవలను కొనియాడారు. కర్రి రాజారావు మాట్లాడుతూ మానవతా నాయకులు...

వైసీపీ జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా వడ్డే రఘురాం నాయుడు ప్రచారం



పెంటపాడు నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలంలోని పెంటపాడు లో, ఎంపీటీసీ-1 కర్రి పృథ్వి కుమార్ రెడ్డి, ఎంపీటీసీ-2 కర్రి ప్రియాంక రెడ్డి, ఎంపీటీసీ-3 బర్ల జయరాంబాబు, ముదునూరులో చల్లా అప్పలస్వామి, ఆకుతీగపాడు, బోడపాడు, రావిగుంట గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థి గుండె కోట సత్యవతి తరపున వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ నవంబర్ 5న జరగనున్న జడ్పిటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి నల్లమిల్లి విజయ్ ఆనంద్ రెడ్డి, మండలంలోని 19 మంది ఎంపీటీసీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. వైసీపీ హయాంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి
వలవల బాబ్జి



తాడేపల్లిగూడెం నవంబర్ 2 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం మండలంలో సోమవారం నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల మల్లికార్జున రావు (బాబ్జి) విస్తృతంగా పర్యటించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారం సాగించగా, గ్రామగ్రామాన ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి అపూర్వ ఆదరణ చూపారని ఆయన పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రచారాన్ని విజయవంతం చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆదరించిన ప్రజలందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

తొలి వారాంతంలోనే రూ.75 కోట్ల వసూళ్లు.. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం' బ్లాక్‌బస్టర్ !

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఆదర్శ కుటుంబం' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం 'బ్లాక్‌బస్టర్' అంటూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో వెంకటేశ్ అభిమానులు, చిత్ర బృందం ఈ విజయాన్ని ఆనందంగా జరుపుకుంటున్నారు. చాలా కాలం తర్వాత వెంకటేశ్, త్రివిక్రమ్ కలిసి పనిచేయడంతో ఈ సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధి శెట్టి నటించారు. నివేదా పేతురాజ్, రావు రమేశ్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చిత్ర బృందం ప్రకటించింది. తొలి వారాంతానికే ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం సినిమాకు లభిస్తున్న ఆదరణను తెలియజేస్తోంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని నిర్మాతలు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో 'బ్లాక్‌బస్టర్' అని ప్రకటిస్తూ వసూళ్ల వివరాలను వెల్లడించారు. విదేశీ మార్కెట్‌లోనూ 'ఆదర్శ కుటుంబం'కు మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో ఈ సినిమా ఇప్పటికే 10 లక్షల డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. మరోవైపు దేశీయంగా ప్రముఖ టికెట్ బుకింగ్ వేదిక బుక్‌మైషోలోనే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ లెక్కలు సినిమాకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణను తెలియజేస్తున్నాయి. తొలి వారాంతంలో మంచి వసూళ్లు సాధించినప్పటికీ, సోమవారం నుంచి సినిమా వసూళ్లు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. సాధారణంగా వీకెండ్ హాలీడేస్‌లో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే వీక్ డేస్‌లోను అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకర్షించగలిగితే సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కుటుంబ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందిన ఈ చిత్రానికి వచ్చే రోజుల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి. తొలి వారాంతంలో రూ.75 కోట్ల మార్కును అందుకున్న 'ఆదర్శ కుటుంబం' వసూళ్లు మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టిస్తాయా? అనేది ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



ప్రేమలో దారుణంగా మోసపోయా, డిప్రెషన్‌లోకి వెళ్లా.. జీవితంలోని చేదు అనుభవాన్ని బయటపెట్టిన రెజీనా!



గ్లామరస్ పాత్రలకే పరిమితం కాకుండా, విభిన్నమైన కథలు, పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రెజీనా కసాండ్రా. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మూకుత్తి అమ్మన్ 2' సినిమాలో కీలకమైన ప్రతికూల ఛాయలున్న పాత్రలో కనిపించనున్నారు. తెలుగులో ఈ చిత్రం 'మహాశక్తి' పేరుతో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న రెజీనా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో ప్రేమలో ఎదురైన చేదు అనుభవం తనను ఎంతగా కుంగదీసిందో వివరించారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ.. 2020లో తన జీవితంలో ఊహించని సంఘటన చోటుచేసుకుందని రెజీనా వెల్లడించారు. ప్రేమ బంధం అర్ధాంతరంగా ముగియడంతో పాటు, ఆ సంబంధంలో తాను తీవ్రంగా మోసపోయానని చెప్పారు. ఆ పరిణామం తనపై తీవ్ర మానసిక ప్రభావం చూపిందని, కొంతకాలం డిప్రెషన్‌తో బాధపడ్డానని తెలిపారు. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, ఆ అనుభవం తర్వాత కొంతకాలం ఎలాంటి కొత్త ప్రేమ బంధంలోకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నానని రెజీనా పేర్కొన్నారు. ఆ సమయంలో ఎదురైన మానసిక సంఘర్షణ తన జీవితాన్ని మరో కోణంలో ఆలోచించేలా చేసిందని వివరించారు. కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో ఉపయోగపడిందని రెజీనా చెప్పారు. ఇతరుల నుంచి ప్రేమ, ఆదరణ, ఓదార్పు ఆశించే ముందు మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకోవాలని సూచించారు. ప్రేమలో ఎదురైన వైఫల్యాలే కాకుండా, చాలామంది యువతులు జీవితంలో ఏదో ఒక దశలో లైంగిక వేధింపులు, ఇతర చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. తన స్నేహితులతో మాట్లాడినప్పుడు ఇలాంటి సమస్యలు ఎంత విస్తృతంగా ఉన్నాయో అర్థమైందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు బాధితులు తమనే తాము నిందించుకోవద్దని రెజీనా సూచించారు. 'నాకే ఎందుకు ఇలా జరిగింది?' అని ఆత్మన్యూనతకు గురికాకుండా, జరిగిన విషయాలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన వారితో పంచుకోవాలని చెప్పారు. ధైర్యంగా తమ బాధను బయటపెట్టినప్పుడే ఆ చేదు అనుభవాల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రామ్ చరణ్ 'ఆర్‌సీ 17'పై మరో ప్రచారం.. గుజరాతీ బ్లాక్‌బస్టర్ రీమేక్ అంటూ టాక్స్..!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాపై రోజుకో ఆసక్తికరమైన వార్త తెరపైకి వస్తోంది. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు పూర్తికాగా, విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ మరింత ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ సినిమా కథపై మరో ప్రచారం మొదలైంది. గుజరాతీలో సంచలనం సృష్టించిన 'లాలో' చిత్రానికి ఇది రీమేక్ అంటూ వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలుస్తోంది. 'ఆర్‌సీ 17' ప్రీ లుక్ పోస్టర్ విడుదలైనప్పటి నుంచి సినిమా కథపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పోస్టర్‌లో ఉపయోగించిన రంగులు, చిత్రీకరణ శైలి నేపథ్యంలో ఈ సినిమాలో పౌరాణిక అంశాలు ఉండబోతున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా రామ్ చరణ్ శ్రీకృష్ణుడి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ విషయాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా,



గుజరాతీలో విడుదలై విజయం సాధించిన 'లాలో' (2025) సినిమాను తెలుగులో రామ్ చరణ్‌తో రీమేక్ చేయబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఈ ప్రాజెక్టే సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆర్‌సీ 17' అని ప్రచారం మొదలైంది. దీంతో అభిమానుల్లోనూ ఆసక్తి పెరిగింది. అయితే ఈ రెండు సినిమాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది. సుకుమార్ 2024 మార్చిలోనే రామ్ చరణ్‌తో తన తదుపరి సినిమాను ప్రకటించారు. అప్పటి నుంచే ఈ చిత్ర కథపై ఆయన పని చేస్తున్నారు. 'లాలో' విడుదలకు ముందే 'ఆర్‌సీ 17' కథలోని కీలక భాగాన్ని సుకుమార్ సిద్ధం చేసినట్లు సమాచారం. అందువల్ల ఈ సినిమా గుజరాతీ చిత్రానికి రీమేక్ అనే ప్రచారానికి ఆధారం లేదని స్పష్టమవుతోంది. మరోవైపు 'లాలో' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయబోతున్నారనే వార్తలు కూడా వినిపించాయి. అయితే ఆ రీమేక్‌లో రామ్ చరణ్ నటించడం లేదని, మరో హీరో ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో 'ఆర్‌సీ 17'ను 'లాలో' రీమేక్‌గా పేర్కొంటూ వస్తున్న వార్తలకు తెరపడినట్లయింది.